VISALAANDHRA, VIJAYAWADA PHONE: No 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. A 193

విశాలాంధ్ర

సంపుటి 10] విజయవాడ • 16 జనవరి 1961 సోమవారం • [సంచిక 290

విశాలాంధ్ర
చందా వివరములు
విడి ప్రతి 00-7 న పై ఆదివారం 0-13 న పై

	పోస్టుద్వారా
సంవత్సరమునకు	30-00
ఆరు మాసములకు	15-00
మూడు మాసములకు	7-75
ఒక మాసమునకు	2-60

సుప్రసిద్ధ ఆయుర్వేద శుభప్రదమైన బాల్సు సమస్త మేహవ్యాధులకు ఔషధములు సులభ బిందువును ఉచితం జీవిరెడ్డి & కం. నరసాపురం

మూడోప్రణాళికలో ప్రభుత్వరంగానికి 8 వేల కోట్లు కేటాయింపు

జాతీయాభివృద్ధిసమితినిర్ణయం, మొత్తం ప్రణాళికావ్యయం 12 వేలకోట్లుగా నిర్ణయం

ప్రభుత్వరంగానికి ద్రవ్యపరిమితి ప్రస్తుతానికి 7500 కోట్లుగా ఉండాలని, మిగతాలోటు క్రమంగాపూడ్చుకోవాలని నిర్దేశం

న్యూఢిల్లీ, జనవరి 14

తృతీయ ప్రణాళిక మొత్తం వ్యయాన్ని రూ 10,200 కోట్ల నుండి, 12,000 కోట్లకు, ప్రభుత్వరంగ వ్యయాన్ని 7,250 నుండి 8 వేల కోట్లకు పెంచాలని ఇక్కడ సమావేశమైన జాతీయాభివృద్ధి సమితి నిర్ణయించింది అయితే పబ్లిక్ రంగానికి ద్రవ్యపరిమితి మాత్రం ప్రస్తుతానికి 7,500 కోట్లు ఉండాలని, మిగతా 500 కోట్ల లోటును కాలక్రమేణా దేశీయ వనరులను పెంచుకోవటం ద్వారా పూడ్చు కోవాలని జాతీయాభివృద్ధి సమితి నిర్ణయించింది

ప్రణాళిక మొత్తం వ్యయానికి, దాని ద్రవ్యపరిమితులకు మధ్య ఇంత వ్యత్యాసం వుండడం భారతదేశ ప్రణాళికా చరిత్రలోనే ప్రప్రథమం అని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు ఈ వ్యత్యాసాన్ని ప్రణాళిక అమలు జరుగుతున్న సమయంలో అవసరమైన దేశీయ వనర్లను సృష్టించు కోవడంద్వారా రాష్ట్రాలూ, కేంద్రం సయుక్తంగా కృషిచేస్తే పూడ్చుకో వచ్చునని భావించ బడుతోంది.

ఇక రాష్ట్ర ప్రణాళికలకు సంబంధించినంత వరకూ, గతంలో ప్రణాళికా సంఘానికి రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య ప్రణాళికావ్యయం రు 8,847 కోట్లు వుండాలని ఒప్పందం కుదిరింది ఇప్పు డీమొత్తాన్ని రు 8,725 కోట్ల ద్రవ్యపరిమితికి మించకుండా వుండే టట్లు చూస్తారు

ముసాయిదా ప్రణాళికలో మొత్తం ప్రణాళికా వ్యయం రు 10,200 కోట్లు అని చెప్పగా, ఇప్పుడా మొత్తం రు 12,000 కోట్లకు పెరగనున్నది ఈ మొత్తంలో ప్రయివేటు రంగానికి కేటాయించిన రు 4,000 కోట్లుకూడా చేర్చబడివుంది ప్రభుత్వ రంగంలో చేసే ఖర్చు మొత్తం రు 7,500 కోట్లకు మించరాదని, నిర్ణయించబడ్డది ముసాయిదాలో రాష్ట్రాల ప్రణాళికలకు 3525 కోట్లు కేటాయించారు ఈ మొత్తాన్ని రు 3487 కోట్లకు పెంచాలని అనుకున్నారు. కాని చర్చ ఫలితంగా ఈ మొత్తాన్ని 3725 కోట్లుగా చివరకు నిర్ణయించారు

రాష్ట్రానికు అదనంగా అవసరమైన 200 కోట్లలో రు 150 కోట్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించాలని కూడా ప్రణాళికా సంఘం కోరింది రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఇచ్చే అదనపు సహాయం రు 50 కోట్లకు పరిమితం చేయాలని కోరింది

తమ ప్రణాళికల వ్యయాన్ని 8 శాతం తగ్గించు కోడానికి రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు నిన్న, నేడు జరిగిన జాతీయాభివృద్ధి సమితి సమావేశంలో అయిష్టతను కనబరిచినట్లు తెలుస్తోంది ఇంతకుముందే తయారుచేసుకున్న ప్రణాళికలకు అమలు జరుపుతామని తమ ప్రభుత్వాలు శాసనసభలకు మాట యిచ్చాయని కూడా ఈ ప్రతినిధులు గట్టిగా చెప్పినట్లు తెలుస్తోంది రాష్ట్రాల ప్రణాళికల వ్యయాన్ని 8 శాతం తగ్గించుకోవాలన్న సూచన అంగీకరింపబడినట్లయితే, రాష్ట్రాల ప్రణాళికల వ్యయం సుమారు రు 122 కోట్లకు కోతపడుతుంది

రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు అయిష్టత కనబర్చడంవల్ల, జాతీయాభివృద్ధి సమితి ఇప్పుడొక రాజీసూచన చేసినట్లు కనపడుతుంది ఈ సూచన ప్రకారం, రాష్ట్రప్రభుత్వాలు లోగడ చేసుకున్న అంచనాల దృష్ట్యా ప్రణాళికల వ్యయం తగ్గినప్పటికీ, బాటి మొత్తానికు వ్యయం మట్టుకు హెచ్చుగానే వుంటుంది

మొదట అనుకున్న 3487 కోట్లలో ఏర్పడే రు. 122 కోట్ల లోటును భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సేవింగ్స్, పన్నులు, అదనపు వర్గ ద్వారా ప్రయత్నించవచ్చునని భావించ బడుతోంది

అలాగే కేంద్ర ప్రణాళికల్లోకూడా ఆర్థికపరిమితులకు, మొత్తంప్రణాళికా వ్యయానికి మధ్య రు 378 కోట్ల తేడా వుంటుంది ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అదనపు వనర్ల సేకరణకై చాలా పెద్ద కృషికి పూనుకో వాల్సి వుంటుంది విలాస వస్తువులపై పెంచిన ఖర్చును, ప్రస్తుత వాడకాన్ని తగ్గించుకోవడంద్వారా, పొదుపు ఉద్యమాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ లేదాను పూడ్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

ఈ లేదాను పూడ్చేందుకుగాను వనర్ల సేకరణకై జాతీయాభివృద్ధి సమితి ఏడుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది

ఈ కమిటీలో శ్రీయుతులు చావన్, సుబ్రాడియా, సి సుబ్రహ్మణ్యం, కె పి త్రిపాఠీ, శ్రీమతి తారాకేశ్వరీసిన్హా, ప్రణాళిక సంఘసభ్యులూ రిజర్వు బ్యాంకు ప్రతినిధి ఒకరూ సభ్యులుగా వుంటారు జీవితబీమా కార్పొరేషన్‌కు చెందిన ప్రతినిధిని కూడా ఇందులో నియమించవచ్చు

పుస్తకం పరిశీలించబడ్డ ప్రణాళికా లక్ష్యాలను గూర్చిన వివరాలను సమగ్రంగా రూపొందించి వాటిని ప్రణాళికలోచేర్చిన తరువాత తృతీయప్రణాళిక తుదిముసాయిదాను ఈ సంవత్సరం మార్చిలో పార్లమెంటుకు సమర్పించ వచ్చు

వ్యవసాయోత్పత్తి

10 కోట్లుకాదా 10 కోట్ల 50 లక్షల టన్నుల మేరకు వ్యవసాయోత్పత్తిని పెంచాలన్న విషయమై కూడా జాతీయాభివృద్ధి సమితి చర్చించినట్లు తెలుస్తోంది

ఆహారోత్పత్తిని అధికం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎరువులు, ఉక్కు సప్లయిచేయాలన్న విషయమును రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు సమితి చర్చలలో లేవనెత్తినట్లు తెలుస్తోంది తృతీయ ప్రణాళికా ఆఖరుకే నాటికి 10 లక్షల టన్నుల నత్రజని ఎరువుల ఉత్పత్తి చేయడం సాధ్యపడుతుందనిమాత్రం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హామీ యిచ్చినట్లు తెలుస్తోంది రాష్ట్రాలకు తగినంత ఉక్కు సరఫరా కాగలదనీ, ముఖ్యంగా ఆధునిక వ్యవసాయ పనిముట్ల ఉత్పత్తికి ఈ ఉక్కు సరఫరా కాగలదని ఉక్కు శాఖామంత్రి శ్రీ స్వర్ణసింగ్ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులకు తెలియ జేసినట్లు తెలుస్తోంది

ఉక్కు ఉత్పత్తి

1962 నాటికి దేశంలో ఉక్కు ఉత్పత్తి 80 లక్షల 50 వేల టన్నులు కాగలదని కూడా శ్రీ స్వర్ణ సింగ్ అంచనా వేశారు స్వల్పంగా సప్లయి అవుతున్న ఉక్కు సరకుల విషయంలో తప్ప, అనేక ఇనుము, ఉక్కు సరుకులపై ఇప్పుడున్న నిర్బంధాలు తొలగించబడుతున్నాయని కూడా ఆయన చెప్పినట్లు తెలుస్తోంది

తృతీయ ప్రణాళికా కాలంలో దేశంలో నూనె ఉత్పత్తి ఏ విధంగా వుండేదీ నూనె, గనుల శాఖా మంత్రి శ్రీ మాలవీయ ప్రతినిధులకు వివరించారు దేశంలో ప్రణాళికాకాలంలో 60 లక్షల 70 వేల టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి కానున్నదని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది

పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లలో కొత్తగా నూనెబావులు బయల్పడే అవకాశాలున్నట్లు కూడా ఆయన చెప్పారని, ఈ ప్రాంతాలన్నింటా తృతీయ ప్రణాళికా కాలంలో త్రవ్వకాలు జరుగనున్నట్లు తెలియజేశారని తెలుస్తోంది

విలాస వస్తువులపై ఖర్చు విషయమై సమితి సమావేశంలో చర్చ జరిగిన సందర్భంలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయి షా మాట్లాడుతూ, చిన్నకార్ల ఉత్పత్తి, రేయాన్ పరిశ్రమ అభివృద్ధిలాంటి విషయాలను విలాస వస్తువులక్రింద జమ కట్టరాదని చెప్పినట్లు తెలుస్తోంది

కొత్తగా రైల్వేలను ఎక్కువగా ఏర్పాటు చేయాలని అనేకమంది రాష్ట్ర మంత్రులు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల మంత్రులు కోరినట్లు తెలుస్తుంది ఈ సందర్భంలో రైల్వేల మంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం మాట్లాడుతూ, ఇందుకు సంబంధించి ప్రణాళికలో కేటాయించిన డబ్బును ఇంకా పెంచితే తప్ప, మంత్రులు చెబుతున్నట్లు కోర్కెలను తీరేర్చడం సాధ్యంకాదని చెప్పినట్లు తెలుస్తోంది

రాష్ట్రప్రభుత్వాలు సేకరించిన అదనపు వనర్లలో, మూడో వంతు భాగం వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలకు కేటాయించ బడినున్నట్లు తెలుస్తోంది దాన్నిబట్టి ముసాయిదా ప్రణాళికలో వ్యవసాయోత్పత్తికి, సమాజాభివృద్ధికి కేటాయించిన రు 1025 కోట్ల మొత్తం రు 1072 కోట్లకు పెరుగనున్నదని తెలుస్తోంది మిగిలిన మొత్తాన్ని రాష్ట్రాలు విద్యుచ్ఛక్తి, రవాణా, తదితర శాఖలకు వినియోగిస్తాయి

నదీజలాల వివాదం

కేంద్రం వైఖరి

న్యూఢిల్లీ, జనవరి 14

కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీ విషయమై, ఆంధ్ర మహారాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాన్ని సంప్రతింపుల ద్వారా పరిష్కరించేందుకు కేంద్రప్రభుత్వం ఇకముందు కూడా కృషిచేయ నున్నట్లు నేడిక్కడ తెలియ వచ్చింది

ఈ విషయమై కేంద్ర జల విద్యుత్ శాఖా ఉపమంత్రి శ్రీ షఫీఖ్ ఇబ్రహీం కుందా ప్రాజెక్టు సందర్శనకై వెడుతూ జనవరి16న హైద్రాబాద్‌లో ఆగినపుడు అక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో సంభాషిస్తారు

ప్రత్యక్ష సంప్రతింపులద్వారాగాని, మధ్యవర్తి తీర్పుద్వారాగాని వివాదం పరిష్కారం కానిపక్షంలో ఈ విషయమై మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరుకోనున్నదని ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం వల్ల తిరిగి ఈ సమస్య చర్చకు వచ్చింది

ఉభయ రాష్ట్రాల మధ్య ఘర్షణ రాకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం శ్రద్ధతో ఈ సమస్యను పరిశీలిస్తున్నట్లు పి టి బి విలేకరి చెబుతున్నాడు అందువల్లనే సమస్యా పరిష్కారానికి మధ్యవర్తిత్వంగా ట్రిబ్యునల్ నియామకానికి చట్టబద్ధమైన చిక్కులేవీ లేనప్పటికీ కేంద్రం అటువంటి ట్రిబ్యునల్ ను నియమించడానికి జంకుతూన్నదట

కమ్యూనిస్టు కార్యకర్తలపై హత్యాయత్నం

మూరుగడ్డ గ్రామ కాంగ్రెస్ గూండాలచే తుపాకి కాల్పులు: ఒకరికి ప్రమాద పరిస్థితి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, జనవరి 15

కమ్యూనిస్టు కార్యకర్తలమీద కాంగ్రెస్ గూండాలు కొంత మంది తుపాకి కాల్పులు జరిపిన ఫలితంగా బూరుగడ్డ గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి ప్రమాదస్థితిలో వున్నట్లు నేడిక్కడ సమాచారం అందింది

హుజూర్‌నగర్‌కు మూడు మైళ్ళ దూరంలోవున్న బూరుగడ్డగ్రామంలో ఈనెల 13 వ తేదీన మధ్యాహ్నం 12 - 1 గంట మధ్య గ్రామ కమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ ఆకుల రాములు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ చింతకాయల మీనయ్య గార్లపై ఆగ్రామ కాంగ్రెస్ గూండాల నాయకులు వీనేపల్లి నరసింహారావు, సురభి బొర్రయ్యలు తుపాకులు పేల్చారు ఆకుల రాములుగారికి కుడి మోచేతి పైభాగంలో గుండు దూసుకు పోయింది కుడిభుజమీద కుడిప్రక్కన రవ్వలు తగిలాయి ఈయన ఇప్పుడు హుజూర్‌నగర్ ఆస్పత్రిలో ప్రమాద స్థితిలో వున్నారు

వీనేపల్లి నరసింహారావు, సురభి బొర్రయ్యలకు లైసెన్సులు గల తుపాకులు వున్నాయి వారిద్దరూ కాంగ్రెస్ గూండాల నాయకులు వారు శ్రీ మీనయ్య, శ్రీ ఆకుల రాముల గార్లను చంపాలన్న యత్నంలో, తుపాకులతో శ్రీ మంత్రి ప్రగడ వెంకటనారాయణగారి మిద్దె మీద కాపుకొని కూర్చుని, మరి కొంతమంది గూండాలను ఇంట్లో చేర్చుకొని, బలాన్ని పోతున్న శ్రీ మీనయ్య, శ్రీరాములుగార్లమీద ఒక్కసారిగా రెండుతుపాకులు పేల్చారు మీనయ్యకు పెట్టిన గురిపూర్తిగా తప్పిపోయింది రాములుగారికి, గుండ్లు దూసుకొని పోయాయి

గుండ్లు తగలగానే రాములుగారు క్రిందపడిపోవడంతో, ఇంట్లో వెంకట నారాయణరావుగారి నాయకత్వాన కాచుకు కూర్చునివున్న గూండాలు మీనయ్యను చుట్టేసి కర్రలతో కొట్టారు ఆయన తలకు బలమైన గాయం తగిలింది

ఈ వార్త హుజూర్‌నగర్‌కు తెలియగానే పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోలీసు సిబ్బందితో దర్యాప్తు చేయడానికి వెళ్ళారు శాసన సభ్యి ప్రతిపక్ష నాయకులైన శ్రీ సుందరయ్యగారు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలుసుకుని, బూరుగడ్డ కమ్యూనిస్టు నాయకులపై జరిగిన ఈ హత్యాప్రయత్నాన్ని గూర్చి వివరించారు ఈ విషయమై తాము వెంటనే దార్యాప్తు జరుపుతామని సర్కిల్ శ్రీ సుందరయ్యగారినిహామీ ఇచ్చారు

మద్రాసు క్రికెట్ టెస్టుపోటీ

టీ విరామ సమయానికి రెండు వికెట్ల నష్టానికి భారతజట్టుచే 146పరుగులు

మద్రాసు, జనవరి 15

భారత, పాకిస్తాన్ జట్టులకు ఇక్కడ మూడురోజులుగాజరుగుతున్న నాల్గవ క్రికెట్ టెస్టుపోటీలో నేడు టీ విరామ సమయానికి రెండువిక్కెట్ల నష్టానికి భారత జట్టు 146 పరుగులు చేసింది

నిన్న సాయంత్రానికి పాకిస్తాన్ జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 448 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్సు డిక్లేర్ చేసింది భారత జట్టు తిరుగున మంజ్రేకర్ కంట్రాక్టర్‌లు బ్యాటింగు చేస్తున్నారు

పంజాబీసుబా ఉద్యమ ఆందోళన

ఎన్నికల తంతని ముఖ్యమంత్రికైరాన్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 14

1962లో జరుగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే పంజాబు ఉద్యమాన్ని కొందరు ప్రారంభించారని ఎన్నికలయి పోయిన తర్వాత ఆ ఉద్యమం సహజంగానే సమసిపోతుందని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడిక్కడ జోస్యం చెప్పారు

పత్రికావారితో ఇష్టాగోష్ఠి ప్రసంగంలో శ్రీ కైరాన్ యింకా యిలా అన్నారు

"పంజాబీసుబా అంటే అకాలీలు ఇంతవరకూ నొక్కివక్కాణించలేదు అందుకు కారణం పంజాబీసుబాఆచరణయోగ్యమైంది కాదు వారి ఉద్యమం మరో సంవత్సరంపాటు సాగుతుంది

ఆందోళన సందర్భంలో అకాలీలను పోలీసులు అరెస్టు చేశారు హింసను ప్రబోధించినవారిని సైతం ప్రభుత్వం విడుదల చేసింది

హింసాచర్యల్లో పాల్గొన్నవారిపై మాత్రమే చర్యలు తీసుకొంటాము అలాంటివారు రెండు వందల కంటే తక్కువగా వుంటారు

పంజాబీసుబా ఆందోళన గురుద్వారాలకు, జైళ్ళకుమాత్రమే పరిమితమైంది ప్రజలు తమ కార్యకలాపాలు మామూలుగానే సాగించుకొంటున్నారు

అకాలీలు తమ ఆందోళన ద్వారా పెద్దగాసాధించిం దేమీ లేదని ఇటవల జరిగిన పంచాయతీ ఎన్నికలు ఋజువు చేశాయి "ఎన్నికలకు కేవలం పంచాయతీ అధ్యక్షుల్లో అకాలీలు విదువందలు మాత్రమే వున్నారు"

శ్రీ సి. డి. దేశముఖ్ పదవీ విరమణ

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షులుగా డాక్టరు వి యస్ కృష్ణ పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 14

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షపదవినుండి శ్రీ సి డి దేశముఖ్ నేడు పదవీ విరమణ చేశారు ఆంధ్ర విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షులు డాక్టరు వి యస్ కృష్ణ నూతనంగా పదవీ స్వీకారం చేశారు

గత కొద్ది సంవత్సరాల్లో ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచేందుకు విశ్వవిద్యాలయగ్రాంట్సు కమిషన్ కృషి చేసిందనీ, అందుకు అనేక గొప్ప సంస్కరణలుప్రవేశపెట్టిందనీ,కమిషన్ అధ్యక్షులు శ్రీ సి డి, దేశముఖ్ నేడిక్కడ అన్నారు సంస్కరణలు మంచి మార్గంలో వున్నాయని విద్యావేత్తలు, విద్యాశాఖాధికారులు అన్నారనికూడ శ్రీ దేశముఖ్ తెలియజేశారు

తనకు 65 సంవత్సరాల వయస్సు రాగానే కమిషన్ అధ్యక్ష పదవినుండి శ్రీ దేశముఖ్ విరమించుకొన్న సందర్భంలో ఇక్కడ ఒక సభ ఏర్పాటు చేయబడింది అదే సందర్భంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టరు వి యస్ కృష్ణ అధ్యక్షపదవిని స్వీకరించారు గ్రాంట్సుకమిషన్ కార్యాలయానికి శ్రీ దేశముఖ్ శంకుస్థాపన కూడ చేశారు

భవనం ఆరు అంతస్థులు కలిగివుండాలని అంచనా ఇందుకు 16 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది ఒక సంవత్సర కాలంలో నిర్మాణం పూర్తవుతుంది

శ్రీ దేశ్‌ముఖ్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు

"విద్యా ప్రమాణాలను పెంచడం వంటిపనులు కమిషన్ చేయవలసివుంది విశ్వవిద్యాలయాలకు కమిషన్ మార్గదర్శిగానూ, మిత్రుడుగానూ, సలహాదారుడుగానూ ప్రవర్తించుతూ వచ్చింది తన బాధ్యతలను కమిషన్ యెంత వరకు నిర్వర్తించిందనే విషయాన్ని భవిష్యత్ నిర్ణయించుతుంది

గత ఆరు సంవత్సరాల్లో విశ్వవిద్యాలయాల సంఖ్య పెరిగింది అనుబంధ కళాశాలల సంఖ్య వెయ్యినుండి 15 వందలకు పెరిగింది ఫలితంగా కమిషన్ వ్యయం రెండు కోట్లనుండి ఆరు కోట్ల రూపాయలకు పెరిగింది

మంత్రులు, తదితర ప్రభుత్వ సంస్థలవారు కమిషన్‌కు చాలా సహాయం చేశారు కమిషన్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలో ప్రతిసభ్యుడూ తన శక్తికొలదీ పనిచేశాడు"

ఇంతకుముందు కమిషన్ కార్యదర్శి శామ్యూల్ మత్తయి ఇలా అన్నారు

వయస్సుకు సంబంధించిన నిబంధన ఒకటుంది గనుక శ్రీ దేశముఖ్ పదవీ విరమణ చేయవలసివచ్చింది కమిషన్ కార్యక్రమం లన్నింటిలోను శ్రీ దేశముఖ్ అమితశ్రద్ధతో పనిచేశారు నేడు ఆయన శంకుస్థాపనచేసిం కార్యాలయ భవనం విద్యారంగంలో శ్రీ దేశముఖ్ చేసిన కృషికి చిహ్నంగా వుంటుంది"

క్యూబాలో రక్షణ సన్నాహాల నిల్పివేత

అమెరికాలో కెన్నడీ ప్రభుత్వం ఏర్పడుతున్న సందర్భంగా

హవానా, జనవరి 14

అమెరికా, క్యూబాల మధ్య ఇటీవల దౌత్య సంబంధాలు తెగిపోయినప్పటినుండీ తమ సైన్యాన్నిసమాయత్తపరచుకొనడాన్ని క్యూబా ప్రధాని కాస్ట్రో ప్రారంభించారు

ఈనెల 20 వ తేదీన అమెరికాలో నూతన అధ్యక్షుడు జాన్ కెన్నడీ పదవీ స్వీకారం చేసేనాటినుండి తమ సైన్యాన్ని సమాయత్తంచేయడం ఆపివేస్తున్నట్లు గత రాత్రి 25 వేల మంది హాజరైన బహిరంగ సభలో కాస్ట్రో ప్రకటించారు

తమమీద దురాక్రమణ జరుక్కపోయినప్పటికీ సైన్యాన్ని సమాయత్తపరచడం నిరుపయోగం కాదనీ, విజయం తాము సాధించామనీ, అదేరక్తి పాతరహిత విజయమనీ కూడా కాస్ట్రో అన్నారు

రెండుదేశాలమధ్య దౌత్యసంబంధాలు తెగిపోయినతర్వాత దేశరక్షణకై తగిన సన్నాహాలు క్యూబా ప్రభుత్వం చేస్తున్నది

కాస్ట్రో యింకా యిలా అన్నారు

"అమెరికాలో నూతన ప్రభుత్వంతన విధానాన్ని మొదటినుండీ నిర్వంచిచుకొంటుందని ఆశిస్తున్నాము విసెన్ హోవర్ ప్రభుత్వం అప్రతిష్ట పాలైంది అందువల్ల కొత్త ప్రభుత్వం అసాధారణ ప్రతిష్టాకరమైన విధానాన్ని అనుసరించవని ఆశిస్తున్నాము

"గొంతునాకొడవడమన్న అమెరికా యుద్ధనౌకా స్థావరంవల్ల క్యూబాకు పెద్ద ప్రమాదమేమీలేదు, ఎందుకంటే ఆస్థావరంద్వారా తన దళాలను సాగించి కిప్పివుచ్చుకోడానికి దౌత్య సంబంధాలు చెడిపోయిన తర్వాత వీల్లేకుండా పోయింది"

తైవాన్ సమస్య తేలితేనే అమెరికాతో దౌత్యసంబంధాలు

ప్రముఖ అమెరికన్ విలేకరి ఎడ్గార్ స్నోతో ప్రధాని చౌ ఎన్-లై గోష్ఠి

న్యూయార్కు, జనవరి 16

తైవాన్ సమస్య అపరిష్కృతంగా మిగిలిపోయినంత కాలం జనచైనాకు, అమెరికాకు మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడే సమస్య లేదని చైనా ప్రధాని చౌ ఎన్‌లై అమెరికా విలేకరి ఎడ్గార్‌స్నోతో చెప్పారు

చైనాలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాని చౌ ఎన్-లై ఒక అమెరికన్ విలేకరికి ఇంటర్వ్యూ యివ్వడం ఇదే ప్రథమం అని భావిస్తున్నారు

ఈ ఇంటర్వ్యూని అమెరికా పత్రిక లైన "లుక్" 20 పేజీలలో ప్రకటించింది

తైవాన్‌నుండీ, తైవాన్ జలసంధి నుండీ అమెరికా తన సైనిక బలాలను ఉపసంహరించినపుడే ఆ సమస్య పరిష్కారమవుతుందని ప్రధానిచౌఎన్-లై ఎడ్గార్‌స్నోతో చెప్పారు

తైవాన్‌లోకొమింగ్‌టాంగ్ ముఠాను అమెరికా బలపరచడం చైనాపై దురాక్రమణయేనని పూర్తిగా స్పష్టమవుతున్నదనిప్రధాని చౌఎన్-లైచెప్పారు

ఈ తైవాన్ వివాదం యీ రెండు దేశాలమధ్య కొనసాగినంతకాలం దౌత్య సంబంధాలు ఊహాతీతం అని పేర్కొన్నారు

తైవాన్ సమస్యపై అంతర్జాతీయ మధ్య వర్తిత్వాన్ని చౌ ఎన్ - లై నిరాకరించారు అది చైనా అంతరంగిక సమస్య అనీ, అలాగే తీరస్థ ప్రాంతాలైన క్విమోయ్, మట్సూ దీవుల సమస్య కూడ అంతరంగికవ్యవహారమే నని అన్నారు

అయితే, తైవాన్‌పై సైనికచర్యలకు పూనుకొనే సూచన దేనినీచౌ-ఎన్-లై చేయలేదు అమెరికా రెండు చైనాల వాదాన్ని తెచ్చి కృత్రిమ స్థితిని సృష్టిస్తున్నదని ఏహ్యభావాన్ని ప్రకటించారు

"నీ సోషలిస్టుదేశంమీద సామ్రాజ్యవాదం దాడిచేసినా దానిని చైనామీద జరిగిన దాడిగాను, సోషలిస్టు శిబిరం మీద జరిగిన దాడిగాను పరిగణిస్తాం అలాంటి పరిస్థితిలో చైనా ఊరకనే చేతులు ముడుచుకు కూర్చోదు" అని అన్నారు

చైనా అణ్వస్త్రాలపై కృషిచేస్తున్నదని వచ్చిన వార్తలను ప్రస్తావించి ఇలా అన్నారు

"క్లుప్తంగా చెప్పాలంటే మేముఏనాటికీ యీ అణ్వస్త్రాలను తయారు చేయగలమో నాకే తెలియదు"

దక్షిణాదిన ఉక్కు పరిశ్రమ: నెలకొల్పడానికి కేంద్రం అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 1

తృతీయ ప్రణాళికా కాలంలో దక్షిణాదిన ఒక ఉక్కు కర్మాగారం నెలకొల్పాలన్న మద్రాసు ప్రభుత్వ సూచనను భారత ప్రభుత్వం అంగీకరించినట్లు నేడిక్కడ తెలియ వచ్చింది ఈ ఉక్కు కర్మాగారాన్ని బహుశా సేలేలో నెలకొల్పవచ్చునని తెలుస్తోంది

ఇందుకై ప్రణాళికా సంఘం తృతీయ ప్రణాళికలో రు 25 కోట్లు కేటాయించినట్లు మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ తెలియజేశారు

నేడిక్కడ పూర్తయిన జాతీయాభివృద్ధి సమితి సమావేశం, మద్రాసు రాష్ట్ర తృతీయ ప్రణాళికా వ్యయాన్ని రు 291 కోట్లకు ఖాయం చేసింది ఈ మొత్తంలో కేంద్రం యిచ్చే సహాయం రూ 90 కోట్లు సైలేలో విద్యుచ్ఛక్తి కర్మాగార నిర్మాణానికి ఉక్కు కర్మాగార నిర్మాణానికి అందించే సహాయం కాకనే కేంద్రం ఈ మొత్తాన్ని తన వాటాగా కేటాయించింది

మద్రాసురాష్ట్రం దేశంలో రెండో పెద్ద విద్యుదుత్పత్తి కేంద్రం కానున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు మద్రాసురాష్ట్రంలో తృతీయ ప్రణాళికా కాలంలో 10లక్షల 40వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కానున్నది మహారాష్ట్రం అన్నిరాష్ట్రాల కన్నా ప్రథమ స్థానంలో రానున్నది ఈ రాష్ట్రంలో 10 లక్షల 60 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కానున్నది తృతీయ ప్రణాళికలో అభివృద్ధిలోకి రానున్న విద్యుచ్ఛక్తి పథకాలలో కుందా విద్యుచ్ఛక్తి కర్మాగారం రెండోదే, సైలేలో విద్యుచ్ఛక్తి కర్మాగార విస్తరణ, పరాంబికుళం విద్యుచ్ఛక్తికర్మాగార విస్తరణ పథకాలు వున్నాయి

తృతీయ ప్రణాళికా కాలంలో మద్రాసురాష్ట్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి పథకాల నిమిత్తం రు 100 కోట్లు ఖర్చుచేయనున్నది

శార్వరినామ సంవత్సర
పుష్య బహుళ చతుర్దశి ఉ- 6-50
పూర్వాషాఢ సా 5-10

విశాలాంధ్ర

సోమవారం 16-1-61

మరొక ఘట్టం

అనేక ఆశ్చర్యకర పరిణామాలకు కాంగో పేరుమోగింది అటువంటిదే ఇప్పుడు మరొకటి జరిగింది మొబుటూ సేనలోనే తిరుగుబాటు వచ్చింది; సర్దుతున్నది లుముంబా విడుదలయ్యాడు; మళ్ళీ నిర్బంధించబడ్డాడు

ఈ ఘట్టాలన్నీ ఐక్యరాజ్య సమితిపర్యవేక్షణక్రిందే కొనసాగుతున్నాయి పోంబే కాటంగా రాష్ట్రానికి అధిపతి కాసై రాష్ట్రానికి కాలోంజీరాజు ఐక్యరాజ్య సమితి గుర్తింపు కసవూబూ ప్రభుత్వానిది అధికారం మొబుటూది కాంగోలో అసలు స్వాతంత్ర్యజ్యోతిని వెలిగించి, ఆఫ్రికాఖండాన్నంతటినీ ఉత్సాహపరచి ఉద్రూత లూగించిన వ్యక్తి లుముంబా దేశానికి ఎన్నుకోబడిన ప్రధానమంత్రీ ఆయనే ఆయనమాత్రం సామ్రాజ్యవాదుల తాబేదారుల చేతుల్లో చిక్కి నిర్బంధంలో మగ్గుతూనే వున్నాడు

ఈ విషాదకర పరిణామాలకు మూలం ఎవరైనా బాధ్యత మాత్రం ఐరాస కార్యదర్శి నాయకత్వాన దే బెల్జియం సైనిక జోక్యాన్ని అంతమొందించేందుకు అదిలో ఐరాస కాంగోలో ప్రవేశించింది కాని వెళ్లింది లగాయతూ హామర్‌షెల్డ్ నాయకత్వాన ఐరాస సేనలు తప్పుటడుగులేవేయడంవల్ల అసలు పని నెరవేరలేదు పైగా బెల్జియం సామ్రాజ్యవాదులూ, తదితర సామ్రాజ్యవాదులూ మరింతగా జోక్యం కలిగించుకొని తిష్టవేసుకునేందుకు అవకాశం కలిగిస్తోంది

ఆహ్వానించి అతిథి సత్కారమిచ్చిన లుముంబా ప్రభుత్వానికి కాలూ చెయ్యీ అడకుండా, నోట్లోంచి మాట రాకుండా విమానాశ్రయాలనూ, రేడియో కేంద్రాన్నీ ఐరాస శక్తులు వశం చేసుకున్నాయి హామర్‌షెల్డ్ నాయకత్వం ద్రోహి పోంబేతో మంతనాలాడ గలిగింది కొన్నాళ్లు అంతు చిక్కకుండా పోయిన కసవూబూ దేప్రభుత్వంఅని ఐరాస గుర్తించగలిగింది కాని ఐరాస చర్యలవల్లనే నిశ్చేష్టుడైఉన్న లుముంబాను కర్నల్ మొబుటూ నిర్బంధంలో వుంచకుండా నివారించలేక పోయింది ఏ ప్రభుత్వాన్ని ప్రజలు కావాలని ఎన్నుకున్నారో ఆ ప్రభుత్వానికి ప్రధాన మంత్రి అయిన వ్యక్తిని విడిపించవలసిన బాధ్యతను ఐరాస నేటికీ విస్మరిస్తోంది

హామర్‌షెల్డ్ నాయకత్వం యీ తప్పుడుపను లొకవైపు కొనసాగిస్తూనే మరోవైపు పురోగమనానికి పూనుకున్న స్వాతంత్ర్య కాముకశక్తులతో కయ్యానికిదిగి, విద్రోహ శక్తులను అణచే వారి ప్రయత్నాలను భగ్నంచేయడానికి ఏమీ వెనుకాడటంలేదు లుముంబా అనుచరులూ, సైనికులూ ద్రోహ పోంబే అధిపత్యం నుండి కాటంగారాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు పూనుకొనగా ఆ పురోగమనాన్ని అడ్డగించడానికి ఐరాస సైనికశక్తులు తయారైనాయి మనోనోలో యీ రెండు శక్తులకూ మధ్య యుద్ధం కూడా జరిగింది

కాంగో స్వాతంత్ర్య రక్షణ మిషతో అక్కడికి వెళ్లి ఐరాస శక్తులు సామ్రాజ్యవాదులకు మంచి ముసుకుగా ఉపకరిస్తున్నాయి పోంబే, కాలోంజీ, మొబుటూ మొదలైన విద్రోహులు కలిగించే కల్లోలాన్నీ అపటంమాని, శాంతిభద్రతలు నెలకొల్పేపేరిట వారిని అడ్డుగించే శక్తులను ఐరాస సేనలు అణచజూస్తున్నాయి

ఈ కుట్ర లెంతో కాలం కొనసాగవని మొబుటూ సేనలో వచ్చిన తిరుగుబాటు వార్తవిదితం చేస్తోంది అఖండమైన స్వాతంత్ర్య జ్యోతిని కాంగో ప్రజా హృదయంలో వెలిగించిన వ్యక్తి గనుకనే లుముంబా, జైల్లోనే వున్నా ప్రజలను ఉత్సాహపరచగలుగుతున్నాడు; స్వాతంత్ర్యోద్యమంకొనసాగుతూనేవుంది ఐతే ఇందుకు యావత్ప్రపంచ ప్రజలూ నిర్విరామంగా ఎలుగెత్తి హామర్‌షెల్డు నాయకత్వాన్ని ఖండించడమూ అవసరం; కాంగో ప్రజానీకానికి అండదండలు చేకూర్చడమూ అవసరం

కేరళ ఆర్థిక రంగంలో అనిర్దిష్ట పరిస్థితి

ప్రభుత్వానికి శ్రీ నంబూద్రిపాద్ హెచ్చరిక

త్రిచూర్, జనవరి 14

పాతబ్యాంకు రద్దు, దాదాపు అరడజను బ్యాంకులకు మారటోరియం మంజూరుచేయడం ఫలితంగా కేరళ ఆర్థిక రంగంలో ప్రతిష్టంభన ఏర్పడిందని కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ అన్నారు

ఈ బ్యాంకులలో వ్యాపారాన్ని రద్దు చేయడంవల్ల, వీటికి మారటోరియం మంజూరు చేయడం కారణంగా ఏర్పడిన అనిర్దిష్ట వాతావరణంవల్ల చిన్న చిన్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు,సామాన్యప్రజలు చెప్పనలవికాని ఇబ్బందులు పడుతున్నారు ఈ పరిస్థితి రైతులకు ప్రత్యక్షంగా నష్టం కలిగించక పోయినప్పటికీ ఆర్థికరంగంలో ఇప్పుడు వ్యాపించిన భయాందోళన, రాష్ట్రంలోని వ్యవసాయ సరకుల ధరలను దెబ్బతీస్తుందని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు

మార్చి నెలాఖరులో త్రిచూరులో 18 వ అఖిలభారత రైతుమహాసభ జరుగనున్నది ఇందుకుగాను స్వచ్ఛంద సేవకుల శిబిరం ఏర్పాటు చేయబడింది దీనికి శ్రీ ఎ కె గోపాలన్ ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభలో శ్రీ నంబూద్రిపాద్ ఉపన్యసించారు

ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు

ప్రస్తుత పరిస్థితికి కేరళ ప్రభుత్వం బాధ్యత వహించకపోవచ్చు కాని ప్రజల ఇబ్బందులను కొంతవరకైనా తగ్గించడానికి, రాష్ట్ర ఆర్థిక రంగంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తుడుముట్టించడానికి వారు నిర్దిష్టమైన బాధ్యత వహించవలసి ఉన్నది

ఈ విషయమై ప్రతిపక్ష సభ్యులు, అధికార పక్షాలకు చెందిన కొందరు శాసనసభలో ప్రస్తావించగా, పరిస్థితిని గూర్చి ఆందోళన చెందవలసిన పనేమీ లేదన్నారు అయితే, రాష్ట్రంలో ఇటీవలి ఘటనలనుబట్టి ఈ ప్రకటన సరిఅయింది కాదని రుజువు అవుతున్నది ఆర్థికరంగంలో సర్వత్రా అనిర్దిష్ట పరిస్థితి ఏర్పడింది ఇది చాలా తీవ్రమైనపరిస్థితి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలూ, రిజర్వుబ్యాంకూ ఈ విషయమై తక్షణమే చర్య తీసుకోవలసి వుంది

కేరళలోని వివిధ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి అంతబాగా లేకపోతే, దీనిని గురించి ప్రభుత్వం ఏదో ఒకటి చేయాలి బ్యాంకింగ్ పరిక్రమ జాతీయకరణ విధానాన్ని అనుసరించడంలో కేంద్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏదైనా ఉంటే, ఈ పరిక్రమలోను, కేరళ ఆర్థిక రంగంలోను ఏర్పడిన ప్రతిష్టంభనను తుడుముట్టించడానికి కొన్నిఇతర ఆచరణసాధ్యమైనపద్ధతులను కాలహరణం చేయకుండా రూపొందించాలి ఈ సంక్షోభాన్ని రూపుమాపడానికిగాను ప్రభుత్వం తీసుకొనే సముచిత చర్యలన్నిటికీ మాపార్టీ పూర్తిగా బలపరుస్తుంది

రాష్ట్రంలో శాంతి భద్రతలు

రాష్ట్రంలో శాంతిభద్రతలపరిస్థితిని ప్రస్తావించి శ్రీ నంబూద్రిపాద్ ఇలా అన్నారు

కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నప్పుడు, రాష్ట్రంలో శాంతిభద్రతలు అడుగంటాయని, ఎక్కడచూచినా ధన ప్రాణరక్షణకు భద్రతలేకుండా పోయిందని పెద్ద గోలచేశారు నేటి పరిస్థితి ఏమిటంటే, అధికారపక్షాలకు చెందిన సభ్యులే ధన, ప్రాణరక్షణకు భద్రత లేదని అభిప్రాయ పడుతున్నారు

రాష్ట్రమంత్రిమండలిలోప్రధాన భాగస్వామి అయిన కాంగ్రెస్ తరఫున ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినప్పటికి, ఉత్తర మలబారుకు చెందిన పాలకులలో ఏర్పడిన తీవ్ర పరిస్థితిని తగ్గించడానికి ఏమీ కృషి జరగలేదు కాంగ్రెస్ వారుదలను ప్రజాసోషలిస్టు సానుభూతిపరులు కొడుతున్నారని, ఆగ్రామంలో వాక్స్వాతంత్ర్యాలు మృగ్యమైనాయని కాంగ్రెస్ నాయకులుకూడా చెప్పారు ప్రజాస్వామిక వ్యవస్థలో ఇలాంటి పరిస్థితికి తావివ్వకూడదు మిశ్రమ మంత్రి వర్గంలో ప్రధాన భాగస్వామి అయిన పార్టీ పరిస్థితే ఆగ్రామంలోఈవిధంగా

హైద్రాబాద్‌లో 16 వ తేదీన గోష్ఠి

హైద్రాబాద్, జనవరి 14

హైద్రాబాద్ ప్రజాతంత్ర యువజన సమితివారిచే ఈనెల 16 సాయంత్రం 6 గంటలకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో "సోషలిజం-యువకుల పాత్ర" అనే అంశంపైగోష్ఠి జరుగుతుంది

ప్రధానోపన్యాసకులు శ్రీ మాకినేని బసవపున్నయ్య (ఎం ఎ, భారత కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్ సభ్యులు), శ్రీ గోపాలరావు ఎక్బోటే, (ఎం ఎల్ ఏ), శ్రీ ధనక్‌లాల్ మండాడ్ (అ బా సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి), శ్రీ రాజబహదూర్‌గౌడ్ (ఎం పి), నగర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి), శ్రీ బి బి రాజు (ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి)గార్లు

(బి బి)

అణ్వాయుధాల ఉత్పత్తిపై కంట్రోల్

అత్యావసరమని ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 14

భారతదేశం ఎట్టి పరిస్థితులలోనూ అణ్వాయుధాలను ఉత్పత్తి చేద్దామని తలంచడంలేదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ జాతీయాభివృద్ధి సమితి సమావేశంలో మాట్లాడుతూ స్పష్టం చేశారు అణ్వస్త్రాలను అదుపులోవుంచే విషయమై అంతర్జాతీయ ఒప్పందం నేడత్యవసరమని కూడా ఆయన చెప్పారు

ప్రధాని నెహ్రూ ఇంకా ఇలా అన్నారు

"ఇంతకుముందుకన్నా నేడు అణ్వాయుధాల ఉత్పత్తి తేలిగ్గానూ, ఖర్చుతక్కువతోనూఅయేపనిగావుంది ఈ విషయంలో కొన్ని నూతన పరిణామాలు వస్తున్నాయి ఫలితంగా, అణ్వాయుధాల ఉత్పత్తి మరింతతేలికగావచ్చు ఒకసారి అదికలవచ్చిందా, ప్రపంచంలో అనేక దేశాలు వాటిని ఉత్పత్తి చేయొచ్చు, లేదా వాటిని మరొకరియండిపొందవచ్చు అటువంటి పరిస్థితుల్లో ఇక అణ్వాయుధాలను అదుపు (కంట్రోల్)లో వుంచడం చాల చిక్కు సమస్య అవుతుంది ఫలితంగా అణ్వాయుధాలు కాపురతంపరగా తయారవుతాయి అందువల్లనే వీటి ఉత్పత్తిని అరికట్టేందుకై ఏదో ఒక విధమైన అంతర్జాతీయ ఒప్పందం నేడత్యవసరం అయితే ఈఒప్పందంలో చైనాకూడా భాగస్వామిని అయితే తప్ప, అటువంటి ఒప్పందం సమర్థవంతమైనది కాజాలదు, పైగా అటువంటి ఒప్పందానికి విలువా వుండదు"

కాంగ్రెసు పార్టీలో ముఠాతగవులు

అధిష్టానవర్గంతో శ్రీ సి బి. గుప్త చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 14

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుముఠా తగవులను గురించి కేంద్రవాణిజ్యపరిక్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో మంత్రి శ్రీ చంద్రభానుగుప్త నేడు ముచ్చటించారు

జాతీయాభివృద్ధిసమితి సమావేశానికి హాజరయ్యేందుకు గత గురువారం నాడు శ్రీగుప్త ఇక్కడికి వచ్చారు ప్రధాని నెహ్రూ, హోం మంత్రి పంత్‌లను అప్పుడే శ్రీ గుప్త కలుసుకొని మాట్లాడారు రేపు లక్నోకు బయలు దేరబోయేముందు హోం మంత్రి శ్రీ పంత్‌తోనూ, హఫీజ్ ఇబ్రహీంలతోనూ మళ్ళీ శ్రీ గుప్తసంప్రతింపులు జరుపుతారు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశానికి శ్రీ గుప్త రేపు హాజరౌతారు

ఆఫ్రికాయ ప్రభుత్వ సమావేశం సమాప్తి

ట్యూనిస్, జనవరి 24

ఆఫ్రికాయాలో ఫ్రెంచి అధ్యక్షుడు డిగోలే జరిపిన జనవాక్యసేకరణ అనంతరం ఆఫ్రికాయా విషయంలో తీసుకోవలసిన భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించడంకోసం విదురోజుల నుండి ఇక్కడజరుగుతున్న ఆఫ్రికాయాస్వతంత్ర ప్రభుత్వ సమావేశం నేడు పూర్తి అయింది

సోమవారంనాడు ఒక ప్రకటన వెలువడగలదని అధికారులన్నారు

ఇరవై విదు మంది విద్యార్థులు, అధ్యాపకులతో కూడిన ప్రతినిధివర్గం భారతదేశ పర్యటనకు జనవరి 16 న యిక్కడకు వచ్చింది

విద్యాసలహా సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 14

విద్యావిషయాల కేంద్ర సలహా సంఘ 48 వ సమావేశం ఇక్కడ ఈనెల 16, 17 తేదీల్లో జరుగుతుంది రాత్రికళాశాలల స్థాపన విశ్వవిద్యాలయాల్లో బోధనాభాషా, పరిక్షా విధానాన్ని సంస్కరించే అంశాలపై సమావేశం చర్చించుతుంది

కేంద్ర విద్యామంత్రి డాక్టరు శ్రీ మాలి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

శారీరకదార్ఢ్యాన్ని పెంచడం, విద్యా సిలబస్‌లో మెట్రిక్ తూకాలు ప్రవేశపెట్టడం, విశ్వ విద్యా లయాల్లో భారతీయ భాషల్లో డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టడం, ప్రభుత్వం సహాయంచేసే ప్రైవేటు పాఠశాలల పరిస్థితి- వాటి మేనేజిమెంటు, వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల సభ్యుల ఆ బోర్డులను ఆచార్యులను చేసుకొనే అంశాలపైకూడాసమావేశంచర్చిస్తుంది

అప్రెంటిస్‌లకు నిర్బంధ శిక్షణ

భారత ప్రభుత్వ శాసనం

న్యూఢిల్లీ, జనవరి 14

ఏ వృత్తిలోనైనా ప్రవేశించబోయేముందు అప్రెంటీసుగా పని చేసేవారు తప్పనిసరిగా పరిక్రమల్లో తర్ఫీదు పొందే అంశంపై కేంద్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్ పార్లమెంటు సమావేశంలో శాసనం చేస్తుందని ఇక్కడ సమావేశమైన తూర్పు మండల కౌన్సిలు సమావేశానికి తెలియవచ్చింది కౌన్సిలుకు ఇంకా యిలా తెలియవచ్చింది

ఈ శాసనం చేయాలని కేంద్ర మంత్రివర్గం అంగీకరించినట్లు కూడ తెలుస్తున్నది ఈ శాసనం ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన వ్యక్తులను ప్రైవేటు పారిశ్రామికులు తమ సంస్థలలో తర్ఫీదుకొరకు ప్రవేశింపనివ్వాలి సాంకేతిక శిక్షణ అవకాశాలు యెక్కువగా కల్పించడానికి, వ్యక్తుల శిక్షణా స్థాయిని పెంచడానికి ఇదొక పద్ధతిగా ప్రభుత్వం భావిస్తున్నది

మండలమంతటికీ కలసి ఒకే రిజర్వు పోలీసుదళాన్ని ఏర్పాటు చేయాలన్న తన పూర్వ నిర్ణయాన్ని కౌన్సిలు ధృవపరచింది నిర్ణయాన్ని అమలు జరిపేందుకు తగిన చర్యలు తీసుకోవాలనికూడ కౌన్సిలు తీర్మానించుకున్నది

సమావేశానికి పశ్చిమబెంగాల్, ఒరిస్సా, అస్సాం, ముఖ్యమంత్రులు హాజరయ్యారు బీహారు మంత్రివర్గం తరఫున శ్రీ దీప్ నారాయణ్ హాజరయ్యారు కేంద్ర హోం మంత్రి శ్రీ పంత్ అధ్యక్షత వహించారు

తన ప్రసంగంలో శ్రీ పంత్ ఇలా అన్నారు

వేపుడాలనే మనస్తత్వాలకు, బిచ్చిన్న కరశక్తులకు వ్యతిరేకంగా పోరాడడంద్వారా జాతీయ సమైక్యతనుపటిష్టవంతంచేయాలి లేనిచోటి వల్ల ప్రజల ఉత్సాహం నశిస్తుంది దేశపురోభివృద్ధికి ఆటంకంగా తయారౌతాయి

నేటి జాతీయ సమైక్యతకు భాషా ధురహంకారం పెద్ద ప్రమాదంగా తయారైంది

గత జూలైనెలలో అస్సాంలో జరిగిన విషాదఘటనలు మనల్ని జాగరూకులను చేయాలి అక్కడి నిర్వాసితులకు త్వరలో పునరావాసం కల్పించబడుతుందని నేను ఆశిస్తున్నాను

భాషా మైనారిటీల హక్కులను రక్షించడానికై ఏర్పడిన కమిటీ ఇంతవరకు ఒక్కసారికూడ సమావేశంకాకపోవడంపట్ల నేను చాల విచారిస్తున్నాను తూర్పు మండల కౌన్సిలు చేసిన కృషినినేను అభినందిస్తున్నాను

1960 డిసెంబరు 30 నాటికి రెండు వేలమంది నిర్వాసితకుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని దండకారణ్య పథకం అధికారులు చెప్పినప్పటికీ తమంతటతాముగా ఈ విషయంలో వారుముందుకు రావడంలేదు పశ్చిమ బెంగాలునుండి నిర్వాసితులు దండకారణ్యానికి వెంటనే పోవడానికి ఇది సమయం

దండకారణ్యం కేవలం తూర్పు పాకిస్తాన్‌నుండి వచ్చిన వారి కొరకే ఉద్దేశించిందికాదు స్థానికనిర్వాసితులు కూడ దీన్ని వినియోగించుకో వచ్చును

బెల్జియం రాష్ట్రాలకు హెచ్చు స్వపరిపాలన అధికారాలు

సోషలిస్టుల డిమాండు

బ్రస్సెల్స్, జనవరి 12

బెల్జియంలో ఫ్లెమిష్‌భాష మాట్లాడే ఉత్తర భాగానికీ, ఫ్రెంచి భాష మాట్లాడే దక్షిణ భాగానికీ మరిన్ని స్వపరిపాలనాధికారాలు కావాలని దక్షిణభాగానికి చెందిన ఐదుగురు సోషలిస్టు నాయకులు బెల్జియం రాజు బడోయిన్‌ను కోరారు

ఈ దక్షిణభాగాన్ని వల్లోనియా అంటారు

వలోనియాలో నమూర్ అనే చోట ఆ ప్రాంతీయ జాతీయవాదులు, ఫెడరలిస్టులు ఒక సభ జరిపి యీ కోర్కెను తెలిపే ఒక విజ్ఞప్తిని తయారుచేశారు దానిని ఈ సోషలిస్టులు రాజుకు నేడు అందజేశారు

ఆ విజ్ఞప్తిలోని ప్రధానాంశాలివి

1 బెల్జియంలోని రెండు భాగాలకు మరిన్ని స్వపరిపాలనాధికారాలను ఇచ్చే విధంగా బెల్జియం రాజకీయదాన మార్పుచేయాలని బడోయిన్ రాజు వ్యతిరేకించకుండుట

2 వల్లోనియాలో లోటు తేలుతున్న ఆర్థిక పరిస్థితిని గురించి ఆయన దృష్టికి తెచ్చుట

3 ఈ వల్లోనియాలో దిగజారుతున్న ఆర్థిక స్థితిని తట్టుకొనడానికి వీలుగా ఆ ప్రాంతంలో పెట్టుబడులుపెట్టుట

బెల్జియం రాజు తాము సమర్పించిన విజ్ఞప్తి మీద చాలా ఆసక్తిని కనబరచారని సోషలిస్టునాయకులు అన్నారు,

ఎన్. జి. వో. ల సంఘం గుర్తింపు

వరంగల్లు జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుల హర్షం

వరంగల్లు, జనవరి 12

యన్.జి.వో.ల సంఘం గుర్తింపును ప్రభుత్వం పునరుద్ధరించడమేగాక, ఉద్యోగులపై ప్రారంభించిన "క్రమశిక్షణచర్యలను"కూడనిలిపివేయడంపట్ల హర్షం ప్రకటిస్తూ వరంగల్లుజిల్లా ప్రభుత్వోపాధ్యాయ సంఘ ప్రథమ కార్యవర్గసమావేశంలోతీర్మానించారు

ఈ సమావేశం జనవరి 8 వ తేదీన ములుగులో జరిగింది వివిధ ఉపాధ్యాయ సమితిశాఖల అధ్యక్షులు ఇందులో పాల్గొన్నారు నూతనంగా ఎన్నుకోబడినఅధ్యక్షులు శ్రీ వి సుబ్బారావుగారధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ జగదీశ్వరరావుగారు సంఘ వ్యవస్థకు సంబంధించిన కొన్ని విషయములను కార్యవర్గం ముందుంచారు

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించిన, వేతన కమిటీ సిఫారసుల వల్ల లాభం పొందని గ్రేడ్లవారికి 25 శాతంవరకు కొత్త గ్రేడ్లను ఇవ్వడాన్ని హర్షించారు ఇప్పటికే లాభంపొందని వారి సంఖ్యకూడా చాలా ఉంది కనుక, అందరికీలాభంకలిగేటట్లు యూనియన్ ఈమధ్య సమర్పించిన మెమోరాండంలోని అన్ని కోర్కెలూ చాలా కాలం నుండి పరిష్కారానికి వేచియున్న న్యాయయుతమైన కోర్కెలే కనుక వాటిని త్వరలోనే పరిష్కరించడం సమంజసమనికోరుతూతీర్మానించారు

జిల్లా ఉపాధ్యాయ మహాసభలు మార్చి రెండవవారంలో పరకాలలో జరపాలని తీర్మానించారు ఇందుకు ఒకసన్నాహాసంఘాన్ని నియమించారు

నర్సరావుపేటలో మున్సిపల్ పన్నులు

తీవ్రంగా పెంచినందుకు పట్టణ కమ్యూనిస్టుల నిరసన

నర్సరావుపేట, జనవరి 18

గుంటూరుజిల్లా నర్సరావుపేటలో విపరీతంగా పెంచిన మున్సిపల్ పన్నులకు వ్యతిరేకంగా బిక్కింగా ప్రజలూ, పార్టీలూ ఆందోళనకు పూనుకోవాలని విజ్ఞప్తిచేస్తూ నర్సరావుపేట పట్టణ కమ్యూనిస్టుకమిటీ ఒక ప్రకటన చేసింది

గతంలో రు 12, రు 18, రు 24 లున్న ఆక్రమణల తరగతులవారీ పన్నులను రు 50, రు 90, రు270 ల వరకూ పెంచారనీ, అట్టివాటి ప్రక్కనేవున్న అంతకంటే హెచ్చుస్థలం ఆక్రమణలకు కేవలం రు 2-50 నపైలు మాత్రమే విధించేటంతగా పక్షపాతం జరిగిందనీ, కొందరు కౌన్సిలర్ల ఆక్రమణలకు అసలు పన్నులే విధించలేదనీ వారు విమర్శించారు

(బి బి)

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

వీరపనేనిగూడెం, జనవరి 12

గన్నవరం తాలూకా వీరపనేనిగూడెం గ్రామంలో పంచాయతీసమితి ప్రాథమిక పాఠశాలలో గ్రామస్థుల సహాయంతో బీదవిద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనకేంద్రం యేర్పాటు చేయబడినది ఈ కేంద్రానికి జనవరి 10 వ తేదీన, ఈస్టూలు హెడ్‌మాస్టరు శ్రీ యు యల్ శేషాచార్యులు ప్రారంభోత్సవం చేశారు గ్రామ పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ వజ్రాల శ్రీరామరెడ్డి, శ్రీ పోలారెడ్డి సీతారామిరెడ్డి, శ్రీ యు యల్ శేషాచార్యులుగార్లు కమిటీ సభ్యులు

యుద్ధాలు మానవ క్షేమానికి విరుద్ధం

అందుకే కమ్యూనిస్టులు వాటిని వ్యతిరేకిస్తారని శ్రీ సంకు అప్పారావు

మందసా, జనవరి 14

"యుద్ధాలు మానవ క్షేమానికి విరుద్ధం అందుకే కమ్యూనిస్టులూ, ఇటీవల స్వాతంత్ర్యం పొందిన భారతదేశంవంటి మరికొన్ని దేశాలూ యుద్ధప్రయత్నాలుఅడ్డుకుంటున్నారు" అని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ సంకు అప్పారావుగారు సారంగపురంలో జరిగిన బహిరంగసభలో అన్నారు

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీనెల 6, 7 తేదీల్లో సోంపేట తాలూకా సారంగపురంలో సమావేశమైంది ఈ సందర్భంలో 8 వ తేదీన ఈ బహిరంగసభ జరిగింది సభకు శ్రీ బి జగన్నాథరావుగారు అధ్యక్షత వహించారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దారపు గోవిందరాజులుగారు మాట్లాడుతూ, ఒకనాడు మందసా జమీందారుకు వ్యతిరేకంగా పోరాటానికి కదిలివచ్చిన శ్రీ లచ్చన్నగారు యీనాడు జమీందారును రక్షించాలని కంకణం కట్టుకున్నాడన్నారు ప్రజాస్వామ్యం పేరు చెబుతున్నవారు ప్రజలచేత ఎన్నుకున్న సమితి ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి ఒకతేదీ నిర్ణయిస్తే, అందుకు వ్యతిరేకంగా తామెందుకువచ్చారో అడగవలసిన బాధ్యత ప్రజలపైన్నవుందన్నారు

"వేలాదిగా 'వుద్దానం' ప్రాంతం వారు వలస పోతున్నా ఆ ప్రాంతంలో పరిక్రమలు పెట్టమని గాని, వారికి ఉద్యోగాలు కల్పించమనిగాని లచ్చన్నగారడగరు ఎందుచేత? ఇక్కడి సరుస్యలు పరిష్కరించటానికి మనమంతా కలిసి పనిచేద్దాం రమ్మంటే లచ్చన్నగారెందుకురారు?" అన్నారు

తరువాత రైతు నాయకులు శ్రీ అబ్బాయినాయుడు, సోంపేట బ్రాంచు కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ డబ్ల్యు ఎస్ రాజు, మందసాసమితి అధ్యక్షులు శ్రీ తులసీదాసు గార్లు మాట్లాడారు సభ ప్రారంభంలో జిల్లా కమిటీ సభ్యులు పరిచయం చేయబడ్డారు

సభానంతరం పార్టీ సానుభూతిపరుల, కార్యకర్తల సమావేశం 100 మందితో జరిగింది శ్రీ సంకు అప్పారావుగారు ప్రపంచంలో పోషలిస్టు దేశాల ఆధిక్యత రోజురోజుకూ ఏలా అన్ని రంగాలలో పెరుగుతోందో వివరించి, మరో 10సంలు యుద్ధం రాకుండా అడ్డుకుంటే, యిక కమ్యూనిస్టు ఉద్యమం ఉరకలువేసుకుంటూ అజేయంగాముందుకు పోతుందన్నారు

ఉపాధ్యాయులను బెదరిస్తూ ప్రసంగం

మల్కిపురం, జనవరి 12

తూర్పు గోదావరిజిల్లా మల్కిపురం నాన్ బ్లాకు ప్రాథమికోపాధ్యాయ సంఘంతరఫున మరిమత్తు సభ్యులు శ్రీ మంగెన వేణుగోపాలం, శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఎం ఎల్ సి గార్లకు శ్రీ ముప్పర్తి వెంకటరత్నం గారి అధ్యక్షతన సన్మానసభ జరిగింది

శ్రీ పి రామరాజు (టీచరు)గారు సభను ప్రారంభించారు

శ్రీ వేణుగోపాలంగారు మాట్లాడుతూ, తాము ఒక్క బదిలీని మాత్రమే చేయించామనీ, ఏమైనా లోటుజరిగితే సవరించ ప్రయత్నించుతామనీ, ఉపాధ్యాయ సంఘాలద్వారా వచ్చిన అభ్యర్థనలు తప్పక స్వీకరిస్తామనీ తెలియజేశారు అనంతరం శ్రీ రామలింగరాజుగారు మాట్లాడుతూ శ్రీ గోపాలంగారు ఒక్క బదిలీలోనే సంబంధము ఉన్నదని అన్నారు కాని, తానుచాలా మందిని బదిలీలు చేయించానని, ఇంకా చేయిస్తానని ఆవేశ పూరితంగా ప్రసంగించారు

వీరి ప్రసంగానికి సభలోని ఉపాధ్యాయులు ఆశ్చర్య చకితులయ్యారు

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

అన్నారుగూడెం, జనవరి 18

ఖమ్మంజిల్లా వైరా బ్లాకులోని అన్నారుగూడెంలో గ్రామ సహాయకులశిక్షణశిబిరంమిట్టపల్లిజరిగింది సమితి అధ్యక్షులు శ్రీ చింతనిప్పునర్సయ్యగారు శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు అధికారులు, గ్రామస్థులు అనేకులు హాజరయ్యారు పారంభోత్సవ సభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ దొడ్డా నారాయణగారుఅధ్యక్షత తహించారు

రువాండా-ఉరుండీలో ధర్మకర్తృత్వానికి బెల్జియం భగ్నం

తీర్మానానికి భద్రతాసంఘ తిరస్కృతి

బిరాస, జనవరి 14

రువాండా - ఉరుండీలో బెల్జియం తన ధర్మకర్తృత్వ ఒప్పందాన్ని భగ్నం చేసిందన్న తీర్మానాన్ని బిరాస భద్రతా సంఘం నేడు తిరస్కరించింది తీర్మానాన్ని సైబీరియా, సింహళం, అరబ్ రిపబ్లిక్ దేశాలు ప్రతిపాదించాయి అనుకూలంగా సోవియట్ యూనియన్ ఓటు చేసింది తక్కిన సభ్యులు ఓటింగులో పాల్గొనలేదు కనుక తీర్మానం వీగిపోయినట్లు భావించబడుతుంది

కాంగో పరిస్థితిపై చర్చ జరిపేందుకు భద్రతాసంఘ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడింది

చర్చను ప్రారంభిస్తూ సోవియట్ ప్రతినిధి జోరిన్ ఇలా అన్నారు

తన ధర్మకర్తృత్వ భూభాగమైన రువాండా ఉరుండీలోకి కాంగో సైనికులు దిగడానికి బెల్జియం అవకాశమిచ్చింది ప్రధాని లుముంబాఅనుకూలురైనవారిపై కాంగోసైనికులుదాడిచేయడానికి బెల్జియం సహాయం చేసింది తర్వాత కాంగోపై బెల్జియం దురాక్రమణ చర్యల కొడిగట్టింది"

తన ధర్మకర్తృత్వఒప్పందాన్ని బెల్జియం భగ్నంచేసిందని ఆఫ్రికా,ఆసియా రాజ్యాలు ప్రవేశపెట్టిన తీర్మానంలో వుంది కాంగోనుండి బెల్జియం సైనికులను, అందుకు సంబంధించిన పిబ్బందిని, సలహాదారులను, సాంకేతిక నిపుణులను వెంటనే ఆ ప్రభుత్వం ఉపసంహరించు కోవాలనికూడా తీర్మానంలో ఆరాజ్యాలు కోరాయి

కాంగో సైనికులు రువాండా - ఉరుండీ ద్వారా పయనించేందుకు బెల్జియం అవకాశమివ్వడంపట్ల తాను హెచ్చరిస్తున్నానని కొమింగ్ టాంగ్ ముఖా ప్రతినిధి టింగ్‌పూషియాంగ్ అన్నారు అయితే ఈ చర్యను దురాక్రమణ అని పిలవడం సరికాదని ఆయన అన్నారు

తీర్మానాన్ని భద్రతాసంఘం తిరస్కరించిన తర్వాత జోరిన్ ప్రసంగిస్తూఈ విషయంలో భద్రతా సంఘం విఫలమైంది గనుక సర్వసభ్య సమావేశం ఈ సమస్యను చర్చించాలని అన్నారు అయితేవెంటనేసమావేశాన్ని ఎర్పాటు చేయాలని జ

బ్రస్సెల్స్, జనవరి 13

బెల్జియం ప్రభుత్వం తయారుచేసిన కార్మిక వ్యతిరేక బిల్లును పార్లమెంటు నేడు ఆమోదించింది

ఈ బిల్లును వ్యతిరేకిస్తూ బెల్జియం దేశమంతటా ఇప్పటికి 24 రోజులుగా అన్ని పరిశ్రమలలోనూ కార్మికులు సమ్మె సాగిస్తున్నారు

రేడియో

మంగళవారం, జనవరి 17

శక 1882 పుష్య 27

విజయవాడ

357 1 మీ [840 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాత్, ప్రసార విశేషాలు, వినవోయి (వావిలాల) దేశభక్తి గేయం, 6-40 భక్తి రంజని సదాశివ బ్రహ్మేంద్ర కీర్తనలు, 7-0 తె వా, 7-15 కె కణ్ణన్ వేణువు, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం వా, 8-15 హిం వా, మధ్యాహ్నం 12-30 కార్మికులకు (హై కి) 1-0 పేరంటం - స్త్రీల కార్యక్రమం, 1-30 లలిత సంగీతం, 1-50 తె వా, 8-30 డి కె పట్టమ్మాళ్, 8-45 ఉన్నత పాఠశాలలకు (హై కి రె), సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 గ్రామస్థులకు, 7 0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్యనందిని, 7-45 బొమ్మరిల్లు - పాటలు, 8-0 కె కణ్ణన్ వేణువు, 8-30 కల్పలత - శ్రోతలు కోరినపాటలు, 9-0 ఆం వా, 9-15 పునశ్చరణ- సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9-30 ఢిల్లీ నుండి రిలె, 9-50 హరికథ (హై కి), 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ (ఎ)

405 4 మీ [740 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాత్, కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తె వా, 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 గోవిందరావ్ దంతాలే ఖయాల్ దేశి, 10-15 క్రికెట్ కామెంటరీ, మధ్యాహ్నం 12-20 విరాను సంగీతం, 12-30 కార్మికులకు బొబ్బిలియుద్ధం బుర్రకథ, పీ బెనర్జీ బృందం, 1-0 పన్నాలాల్ ఘోష్ బాన్సురీ, 1 - 15 పోవనా ఘటో పాధ్యాయ భజన్, గీత్, 1 - 50 తె వా, 2-10 ఉ వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 క్రికెట్ కామెంటరీ (తరువాయి), 3-20 వాతావరణ సూచన, 3-35 ఉన్నత పాఠశాలలకు, 4-15 క్రికెట్ కామెంటరీ [తరువాయి], సాయంత్రము 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 కన్నడ శ్రోతలకు, 7-0 తె వా, 7-15 మరాఠీ శ్రోతలకు - సుగమ సంగీత్, 7-30 సాహిత్యనందిని (వి కి) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ] 7-50 ప్రసంగం [ఉర్దూ], 9-0 ఆం వా, 9-15 ఉ వా, 9-30 ఢిల్లీ రిలె, 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ (బి)

49 02 మీ [6120 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాత్ 10.15 హై ఎ వలె

80 86 మీ [9720 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-30 హై ఎ వలె 2 - 0 పాఠాల సావిత్రీదేవి, 2-50 హై ఎ వలె,

60 12 మీ [4990 కిలోహెర్జ్]

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 హై ఎ వలె, 7-45 వయోలిన్ పై రాగమాలిక నిలయవిద్వాంసుడు, 8-0 హై ఎ వలె, 9-15 ఎమ్ ఎల్ వసంతకుమారి, 9-30 హై ఎ వలె 9-50 హరికథా కాలక్షేపం, 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)

211 8 మీ [1420 కిలోహెర్జ్]

ఉదయం 6-55 మంగళగానం, 7-0 తె వా, 7-15 సంగీత మంజరి, 7-30 మద్రాసు ఎ వలె, 8-0 ఆం వా, 10-15 క్రికెట్ కామెంటరీ

211 8 మీ [1420 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-35 మ ఎ వలె, 1-0 భజన కీర్తనలు, 1-30 ఆం వా, 1-40 గాత్రసంగీతం, 1-50 తె వా, 2-0 క్రికెట్ కామెంటరీ [తరువాయి], 3-35 వాద్య సంగీతం, 3-50 క్రికెట్ కామెంటరీ [తరువాయి]

211 8 మీ [1420 కిలోహెర్జ్]

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, (ఆంగ్లం), 6-0 ఆం వా, 6-5 మ ఎ వలె, 6-15 కార్యక్రమ వివరణ [తమిళం], 6-20 ఈనాటి క్రికెట్ పోటీ సమీక్ష (తమిళం), 6-30 ఎమ్ బాలసరస్వతి, 7-0 తె వా, 7-15 గోటు వాద్యం, నిలయవిద్వాంసుడు, 7-30 దిట్టమైన సాధనై వ్యవసాయం ప్రసంగము (తమిళం) టి ఎమ్ శేషమ్, 9-0 ఆం వా, 9-15 తందిరం ఫలితము - హాస్యనాటిక (తమిళం), 10-0 సంగీతామృతం, 10-30 ప్రసార సమాప్తి

ప్రణాళికోత్సవాలకు శ్రీనందా ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 13

గత పది సంవత్సరాలలో భారత దేశం ప్రతిరంగంలోనూ మంచి అభివృద్ధిని సాధించిందని కేంద్ర ప్రణాళికా శాఖా మంత్రి శ్రీగుల్జారీలాల్ నందా నేడిక్కడ "భారత ప్రణాళికా వారోత్సవాలను" ప్రారంభిస్తూ అన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

"సాధించిన దానితో నే మనం తృప్తిచెందరాదు మనం ఇంకా ఎంతో సాధించాల్సివుంది జాతీయ పునర్నిర్మాణం, జాతీయాభివృద్ధి అనేది ఎక్కువగా ప్రజలపైన, దేశంలో లభ్యమయే వనరులపైనా ఆధారపడివుంది ఇంతవరకూ దేశంలో సాధించిన దంతా ప్రణాళికలద్వారానే దేశం రూపురేఖలు త్వరితగతిని మారిపోతున్నాయి అయినా నిరుద్యోగం, బీదతనంవంటి సమస్యలు యింకా పరిష్కారం కాలేదు ప్రణాళికల లక్ష్యాలను - ఆశయాలను గూర్చి దేశంలోని ప్రతి ఒక్క పౌరుడికీ తెలియజెప్పితే ఈసమస్యలను తేలిగ్గా పరిష్కరించుకోవచ్చు గత పది సంవత్సరాల్లోనూ దేశజాతీయాదాయం 40 నుండి 45 శాతం పెరిగింది తృతీయప్రణాళికలో 1 కోటి 50 లక్షల మందికి ఉద్యోగ వసతి కలుగనున్నదని భావిస్తున్నాను దేశం స్వయం పోషకం కావాలంటే అధికోత్పత్తి జరగాలి".

తరువాత సమాచార శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎ పి జోషి మాట్లాడుతూ, మన దేశంలాంటి ప్రజాస్వామిక దేశంలో ప్రణాళికలు - దేశం అభివృద్ధి విషయాలలో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు

ప్రణాళికా వారోత్సవాలు జయప్రదం కావాలని రాష్ట్రపతి, ప్రధాని నెహ్రూలు సందేశాలిచ్చారు

ఖనిజ వాయువుతో నడిచే పరిశ్రమలు

న్యూఢిల్లీ, జనవరి 14

తృతీయ ప్రణాళికా కాలంలో అస్సాంలో ప్రభుత్వ- ప్రయివేటు రంగాలలో ఖనిజ వాయువుతో నడిచే అనేక పరిశ్రమలను నెలకొల్పాలన్న ప్రతిపాదనను భారత ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తోంది

రు 29 కోట్లు ఖర్చుకాగల ప్రభుత్వ పరిశ్రమలలో రోజుకు 100 టన్నుల ఎరువులు ఉత్పత్తి చేయగల ఒక ఎరువుల కర్మాగారంకూడా వుంది,

ఈ కర్మాగార నిర్మాణానికి రు 16 కోట్లు ఖర్చు అవుతుంది ప్రభుత్వ రంగంలో నెలకొల్పే మిగతా పరిశ్రమలు విద్యుచ్ఛక్తి కర్మాగారం, ఇది ప్రాథమిక దశలో 50 వేల కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తుంది దానికయ్యే ఖర్చు రు 9 కోట్లు, రు 2 కోట్లఖర్చుతో గ్యాస్ పరిశ్రమ ఇళ్ళ వాడకానికి అవసరమైన గ్యాస్ సప్లయి ఇందుకుగాను మరో రెండు కోట్లు కేటాయించబడ్డాయి

ప్రయివేట్ రంగంలో నిర్మించే పరిశ్రమలు పోలీథిన్ కృత్రిమ రబ్బరు ఉత్పత్తి, ఫర్టిలైజర్ బ్లాక్ పరిశ్రమలు, పెట్రోలియం పరిశ్రమ, పీ టన్నింటి నిర్మాణానికి గాను రు. 42 కోట్లు ఖర్చు అవుతాయి

హిందూస్తాన్ షిప్ యార్డు

విశాఖ కేంద్రానికి ఆర్డర్లు

న్యూఢిల్లీ, జనవరి 14

విశాఖపట్నంలోని హిందూస్తాన్ షిప్‌యార్డ్ త్వరలో రెండు ఆర్డర్లను బుక్ చేయవచ్చునని, దానితో ఇంతకు ముందే పొందివున్న రెండు ఆర్డర్లతో షిప్‌యార్డు అవసరాలు పూర్తిగా తీరవచ్చునని నేడిక్కడ రవాణాశాఖ ప్రకటించింది

ఆర్డర్లు లేనందువల్ల హిందూస్తాన్ షిప్‌యార్డ్ తీవ్ర పరిస్థితులను ఎదుర్కొంటోందన్న పత్రికా వార్తలను రవాణా శాఖ ప్రస్తావించి, ఇప్పుడు పరిస్థితి అంత ఆందోళనకరంగాలేదని తెలియజేసింది

అసలు లెక్క ప్రకారం 1961 లో షిప్‌యార్డ్‌కు నాలుగు నౌకలు అవసరమనీ, ఇప్పటికే రెండునౌకలు లభించాయనీ, మిగతా రెండు ఆర్డర్లు త్వరలోనే బుక్ కానున్నాయనీ ఆ ప్రకటనలో వుంది

కార్మికోద్యమ ఐక్యత

ప్రపంచ కార్మిక సమాఖ్య కార్యదర్శి విజ్ఞప్తి

మదురై, జనవరి 18

భారతదేశ స్వాతంత్ర్య పటిష్టతకు, ప్రపంచశాంతికి, కార్మికోద్యమ ఐక్యత ఎంత అవసరమో కార్మికవర్గ ప్రయోజనాల పరిరక్షణకు కూడా అంతే అవసరమని ప్రపంచ కార్మిక సమాఖ్య కార్యదర్శి సుగిరి నేడిక్కడ అన్నారు

అటువంటి ఐక్యతను సాధించడమే తక్షణ కర్తవ్యంగా కోయంబత్తూరులో జరిగిన ఎ ఐ టి యు సి సమావేశం నిర్ణయించడం సముచితంగా ఉందని ఆయన అన్నారు

మదురైలోని ఎ.ఐ టి యు సి అనుబంధ కార్మిక సంఘాలు తనకూ సోవియట్ యూనియన్ నాయకులకూ జరిపిన సన్మాన సభలో మాట్లాడుతూ సుగిరి పై విధంగా అన్నారు

నెహ్రూ సలహాకు కీన్యా భారతీయుల పాటింపు

నైరోబీ, జనవరి 14

కీన్యాలో నివసించే భారతీయులు కీన్యా ప్రజలతో ఏకీభావాన్ని కలిగివుండాలని భారత ప్రధాని నెహ్రూ ఇచ్చిన సలహాతో తాను ఏకీభవిస్తున్నానని కీన్యా భారతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్ సి గౌతమ నేడిక్కడ చెప్పారు

ఇక్కడొక ఎన్నికల సభలో శ్రీ గౌతమ ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ గత మాసంలో భారత దేశాన్ని సందర్శించిన కీన్యా ఆఫ్రికన్ నాయకుడు టాంబోయాకు యీ సలహా యిచ్చారని చెప్పారు

"ఈ దేశ ప్రజలతో పూర్తిగా మనం ఏకీభవించాలి ఈ దేశ సరిహద్దుల వెలుపలనుండి సలహా, సహాయాలు వస్తాయని కోరడం పూర్తిగా తప్పు

"ఇక్కడ ఉండే భారతీయులు యీ దేశంలోనే శ్రేయస్సును కోరి వున్నారు వీరి భవిష్యత్తు అంతా కీన్యా భవితవ్యంతోనే ముడిపడి వున్నది" అన్నారు

అమెరికా పౌరులుగాని, వ్యాపార సంస్థలుగాని విదేశాల్లో బంగారం కలిగి యుండడాన్ని నిషేధిస్తూ అధ్యక్షులు కెనెడీ ఆదేశాలు జారీ చేశారు

నకిరేకల్లులో కమ్యూనిస్టుల గెలుపు

నకిరేకల్లు, జనవరి 14

నకిరేకల్లు పంచాయతీలోని 8 సీట్లలో అన్నీ కూడా కమ్యూనిస్టు అభ్యర్థులకే వచ్చాయి నకిరేకల్లు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కందాల శ్రీనివాసరెడ్డిగారిని ఓడించాలని కాంగ్రెసువారు చేసిన ప్రయత్నాలు విఫలమై వారి ప్రత్యర్థికి డిపాజిట్టు పోయింది

చిత్తలూరు గ్రామంలోని మొత్తం 10 సీట్లలో 9 సీట్లు కమ్యూనిస్టులకు వచ్చాయి అభ్యర్థిగా ఇక్కడ పోటీ చేసిన నల్లగొండ చైర్మన్ ఓడిపోయారు

గుడివాడ గ్రామంలోని 6 సీట్లలో 5 సీట్లను కమ్యూనిస్టులు గెలుచుకున్నారు ఒక సీటుకు సమాన ఓట్లు వచ్చినందున లాటరీలో కాంగ్రెసుకు పోయింది

నకిరేకల్లు బ్లాకులో 31 పంచాయతీలున్నవి ఇందులో 27 దింటికి ఎన్నికలు జరుగుతాయి ఇప్పటికిజరిగిన 7 గ్రామాల్లో 4 పంచాయతీలు కమ్యూనిస్టులకు వచ్చాయి 2 స్వతంత్రులకు పోయాయి 1 కాంగ్రెసుకు వచ్చింది (ఎ పి)

అశ్వాపురం ఎన్నికలు

నాలుగుస్థానాలలో కమ్యూనిస్టుల విజయం

బూర్గంపాడు, జనవరి 11

ఖమ్మంజిల్లా బూర్గంపాడుతాలూకా అశ్వాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థులు నాలుగు స్థానాలు, స్వతంత్ర అభ్యర్థులు నాలుగు స్థానాలు గెల్చుకొన్నారు. మాజీ పంచాయతీ బోర్డు అధ్యక్షుడు, భూస్వామి అయిన శ్రీ యార్లగడ్డ కోటయ్య పరాజయం పొందారు

పర్యవేక్షక సంఘుకృషికి కాంగ్లీ అనుకూలత

బౌనోంతో మంతనాలు కూడదని షరతు

వియంతియాన్, జనవరి 14

బౌనోమ్ రాకుమారుడు ఏర్పరచిన ప్రభుత్వంతో శాంతి సంభాషణలు సాగించడానికి తాను సంసిద్ధమేగాని అయితే ముందు బౌనోమ్ రాజీనామా యివ్వవలసి వున్నదని లావోస్ గాలి గుమ్మటపు సేనల అధిపతి కెప్టెన్ కాంగ్లీ నేడిక్కడ చెప్పారు

"సౌవన్నా ఫామా నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వమే లావోస్‌లో చట్టబద్ధమైన ప్రభుత్వం" అని తనకుపంపించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కెప్టెన్ కాంగ్లీ పునరుద్ఘాటించారు

(విద్రోహ సేనలు రాజధాని వియంతియాన్ మీదకు దండెత్తి వచ్చినప్పుడు సౌవన్నా ఫామా కాంబోడియాకు పోయారు)

1954 జెనీవా సభ అనంతరం లావోస్ విషయమై నియమితమైన అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం తిరిగి పని ప్రారంభించడానికి తాను అనుకూలమేనని, కాని ఆ సంఘం మాత్రం బౌనోమ్‌తో మంతనాలాడరాదని కాంగ్లీ ప్రకటించారు

ప్రస్తుతం కాంగ్లీ బలాల ఆధీనంలోవున్న కేంద్ర లావోస్‌లోని జార్స్ మైదానప్రాంతానికి ఒకర్రోజు ఫొటోగ్రాఫరు విమానంలో వెళ్ళాడు అతడు పంపిన ప్రశ్నలకు కాంగ్లీ యీ సమాధానాలను త్రిప్పి పంపారు

ఈ మైదాన ప్రాంతంలో ఇటీవల జరిగిన యుద్ధంలో వైనా బలాలుగాని, ఉత్తరవియత్నాం బలాలుగాని పాల్గొన్నాయని బౌనోమ్ చేసే ప్రచారమంతా వట్టి తప్పుడు ప్రచారమేనని కాంగ్లీ చెప్పారు

విద్రోహ ప్రభుత్వం ఏర్పడడానికి తోడ్పడిన జనరల్ భౌమీ నోసవాన్ సేనలమీద అతిత్వరలోనే విజయాన్ని సాధించగలననే విశ్వాసాన్ని ప్రకటించారు

అందువల్ల లావోస్‌లో కమ్యూనిస్టు తరహా ప్రభుత్వం ఏర్పడుతుందని భావించడం తప్పు అనీ, అలాంటి ప్రభుత్వాన్ని ఏర్పరచాలని లావోస్ ప్రజలు కోరుకోనడంలేదనీ చెప్పారు కాని తమ ప్రభుత్వం వైనా, ఉత్తర వియత్నాంలతో మామూలు సంబంధాలు ఏర్పరచు కొంటుందని తెలియజేశారు

తన బలగాలు పాథెట్ లావో బలగాలతో కలిసిపోలేదనీ, కాని ఒకే లక్ష్యం కొరకు యీయిరు రెండు బలగాలు ఒకరి పరిసన ఒకరు నిలబడి పోరాడుతున్నాయనీ చెప్పారు

పంచాయతీ ఎన్నికల ఫలితాలు

వరంగల్లు, జనవరి 11

వరంగల్లుజిల్లా వర్ధన్నపేట బ్లాక్ ఐనవోలు గ్రామ పంచాయతీకి ముగ్గురు రైతు సంఘ కార్యకర్తలు ఎన్నికయ్యారు

ఈ బ్లాక్‌లోని కొత్తూరు గ్రామ పంచాయతీకి మరో ముగ్గురు రైతు సంఘ కార్యకర్తలు పోటీ లేకుండా ఎన్నికయ్యారు

ఘనపురం బ్లాకు తాటికొండ గ్రామ పంచాయతీకి అధికార కాంగ్రెసుపక్షం వారు నిల్చిన అయిదుగురు, కమ్యూనిస్టులు ముగ్గురు, యూనిటీ ఫ్రంట్ వారు ఇద్దరు ఎన్నికయ్యారు నెగ్గిన యూనిటీ ఫ్రంట్ అభ్యర్థుల్లో ఘనపురం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యస్ రామాచారిగారు ఒకరు వీరికి, కమ్యూనిస్టులకు మధ్య ఎన్నికల ఒప్పందం జరిగింది పంచాయతీ సమితిలో కమ్యూనిస్టులు-యూనిటీ ఫ్రంట్ వారు కలసి పనిచేస్తున్నారు

తూర్పు గోదావరి జిల్లా యువజన సంఘ కన్వెన్షన్ వాయిదా

రాజమండ్రి, జనవరి 12

తూర్పుగోదావరి జిల్లా యువజన సంఘ కన్వెన్షన్ జనవరి 17 వ తేదీన రాజమండ్రిలో జరుగుతుందని యిదివరకు ప్రకటించాము కాని, సంక్రాంతి యువజనోత్సవములు, ఆటల పోటీల కార్యక్రమముల వల్ల సాధ్య పడదని కొందరు తెలియజేశారు అందు వలన జనవరి 17 వ తేదీని జరగవలసిన కన్వెన్షన్ ప్రస్తుతం వాయిదా వేయబడింది మరల ఎప్పుడు జరపేది త్వరలో తెలియచేయబడుతుందని ప్రదేశ్ యువజన సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ సుబ్బారపు చెల్లారావు గారు వ్రాస్తున్నారు

గవర్నమెంటు పరీక్షలు

హైద్రాబాద్, జనవరి 12

1960 డిసెంబరులో జరిగిన ఈ క్రింది పరీక్షలలో ఈ దిగువ నెంబర్ల వారు ఉత్తీర్ణులయ్యారు

ఇండియన్ పీనల్ కోడ్ రెండో శ్రేణి 761 మాత్రమే

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ : రెండో శ్రేణి 761 2846

వైశ్యనిర్వాణ రెండో శ్రేణి 761 2848 2849

దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, దక్షిణ రైల్వే లేబరు యూనియన్‌ల ఐక్యతా మహాసభ

మద్రాసు మెమోరియల్ హాలులో

జనవరి 21,22 తేదీలలో

శ్రీ యస్ గురుస్వామి (అధ్యక్షులు ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్) తదితర రైల్వే కార్మిక నాయకులు పాల్గొంటారు

ఈ సందర్భంగా జనవరి 22 న పెరంబూరులో గొప్ప బహిరంగసభ వుంటుంది

పర్యవేక్షక సంఘ సమావేశం

తర్వాతనే కాంబోడియా ప్రధాని సూచించిన 14 రాజ్యాల సభ జరగవచ్చునని శ్రీ నెహ్రూ

న్నాంపెన్, జనవరి 14

లావోస్‌లోని క్లిష్ట పరిస్థితిని చక్కదిద్దడానికి కాంబోడియా ప్రధాని సిహనౌక్ ప్రతిపాదించిన 14 రాజ్యాల సభకంటే శీఘ్రతర చర్య అవసరమని భారత ప్రధాని నెహ్రూ సూచించారని కాంబోడియా వార్తాసంస్థ "ఖ్మెర్" నేడు తెలిపింది

కాంబోడియా ప్రధాని చేసిన ప్రతిపాదనకు భారత ప్రధాని పంపిన సమాధానంలో యీ విషయం వున్నది

ముగ్గురు (భారత, పోలెండు, కెనడాలు) సభ్యులుగాగల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని సమావేశ పరచడమే అవిధంగా శీఘ్రచర్య తీసుకొనడానికి తోడ్పడుతుందని శ్రీ నెహ్రూ తెలిపారు

"ఈ పర్యవేక్షక సంఘం లావోస్‌లో సమావేశం కావాలని బ్రిటిష్-సోవియట్ ప్రభుత్వాలకు సూచించాము ఇలా చేయడానికి నిర్ణయించుకొన్నట్లయితే అది మొదటి చర్య అవుతుంది, ఆ తర్వాత మీరు ప్రతిపాదించినట్లు ఇతర దేశాలతో కూడిన పెద్దసభ జరగవచ్చు" అని శ్రీ నెహ్రూ తమ లేఖలో తెలిపారు

1954 జెనీవా ఒడంబడికపై సంతకాలు చేసిన దేశాలు, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలో వున్న దేశాలు, అమెరికా, లావోస్‌కు సరిహద్దునగల నూడు దేశాలు కలిపి సమావేశమై లావోస్ పరిస్థితిని గురించి చర్చించాలని ప్రధాని సిహనౌక్ ప్రతిపాదించారు

మనోనో వద్ద యుద్ధ విరమణ

వియజెబ్ విల్లే, జనవరి 14

ఉత్తరకాటంగాలో మనోనోవద్ద ఆరు గంటలపాటు పోరుజరిగిన తర్వాత కాల్పులువిరమించడానికి ఐరాస సైనికులు అంగీకరించారు

ఈ పోరాటంలో ఐ రా స సైనికులలో ఏడుగురు క్షతగాత్రులైనారు ఈ పోరాటం లుముంబా అనుచర సైన్యాలకు, ఐ రా స సైనిక దళాలకు మధ్య జరిగింది,

కాంగో సైనికులలో వత్తిడితో తెలియలేదు

యుద్ధవిరమణ అనంతరం మొరాకోకు చెందిన ఐ రా స సైనికులకు పంపించివేశారు ఇక 600 మంది లుముంబా సైనికులను ఎదుర్కొనడానికిప్పుడు సైబీరియాకు చెందిన 200 మంది ఐ రా స సైనికులు మాత్రమే అక్కడ వున్నారు

మనోనో విమానాశ్రయం ఇప్పుడు ఎవరి ఆధీనంలో వున్నదో తెలియడం లేదు.

షేక్ అబ్దుల్లా తదితరులపై కేసును ఉపసంహరిస్తారనే వదంతిని కాశ్మీర్ ప్రభుత్వం ఖండించింది.

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ హోటల్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యవర్గ అత్యవసర సమావేశం ఈనెల 19వ తేదీ హైద్రాబాద్ ఫెడరేషన్ ఆఫీసులో జరుగుతుంది

♦ ♦ ♦

మెడిక్ పట్టణంలో ఫిబ్రవరి 3 నుండి 5 వరకు ఆంధ్రప్రదేశ్ క్రీడోత్సవాలు జరుగుతాయి ప్రవేశ రుసుం పంపడానికి ఆఖరుతేదీ జనవరి 22 భోజనం, వసతి ఉచితం వివరాలకు "డాక్టర్ సర్దార్ ఖాన్, ప్రధాన కార్యదర్శి, టోర్నమెంటు కమిటీ మెదక్

* * *

అఖిలభారత యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశం ఈ నెల 23,24, 25 తేదీలలో ఢిల్లీలో జరుగుతుంది

♦ ♦ ♦

కలిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారి 18 వ జయంత్యుత్సవాలు జనవరి 27వ తేదీ సాయంత్రం తెనాలి నాగకళాపరిషత్‌లో శ్రీ గుజ్జి జానకిరామయ్య అధ్యక్షతన జరుగుతాయి

'రవీంద్ర నాటకశాల' భవన నిర్మాణానికి శంకుస్థాపన

హైద్రాబాద్, జనవరి 14

విశ్వకవి రవీంద్రుని స్మృత్యర్థం ఆయన పేరిట ఏర్పడనున్న నాటకశాలనిర్మాణానికి నేడిక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో శంకుస్థాపన జరిగింది రవీంద్ర నాటకశాల నిర్మాణానికి రు 5 లక్షల ఖర్చు అవుతుంది

నేటి ఉత్సవ సభకు కేంద్ర ఆదాయ వ్యయశాఖా మంత్రి శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు శంకుస్థాపన నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి వి రామన్ నిర్వహించారు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ మక్రాంజా నిజాం విద్యాసంస్థల అధ్యక్షులైన శ్రీజా ఈ నాటకశాల నిర్మాణానికి గాను రు 5 లక్షలు విరాళంగా యిచ్చారు. ఈ నాటకశాలలో రెండు వేల మంది ప్రేక్షకులు కూర్చోవచ్చు

సర్వాపురం మాజీ చైర్మన్‌కు కనకాభిషేకం

సర్వాపురం, జనవరి 13

పశ్చిమ గోదావరిజిల్లా సర్వాపురం మాజీ చైర్మన్ శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తిగారికి సర్వాపురం ప్రజలు మున్సిపల్ ఆఫీసువద్ద కనకాభిషేకం జేశారు ఆ సందర్భంలో కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ బి యస్ మూర్తిగారున్నారు చైర్మన్ శ్రీ పొన్నపల్లి సుబ్రహ్మణ్యంగారిచే కనకాభిషేకం జరుపబడింది.

శ్రీయుతులు అంజాల వెంకట్రాయ్యలు, బి పి గోపాలరాజు (కమ్యూనిస్టు), పి శేషావతారం (కాంగ్రెస్), ఎ వెంకట్రాయుయ్య (నరసాపురం పత్రికా రచయితల సంఘం) గార్లు శ్రీ నారాయణమూర్తిగారి గుణగణములను, వారి సేవను ప్రశంసిస్తూ సభాధ్యక్షులు తెలిపారు శ్రీ బి యస్ మూర్తిగారు శ్రీ కె. శ్రీరాములుగారిచే బహూకరించబడిన శ్రీ నారాయణమూర్తిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు "కవికులాలంకార", "దానకర్ణ" బిరుదులనుకూడా యిచ్చారు

శ్రీ సమతం చీరకోటయ్యగారి వందన సమర్పణలో సభ ముగిసింది అనంతరము విందు జరిగింది (వి. వి.)

నర్సాపురంలో బహిరంగసభ

నర్సాపురం, జనవరి 18

నర్సాపురంలో శ్రీ బొడ్డుపులి గోపాలగావుగారి అధ్యక్షతను కమ్యూనిస్టు పార్టీ బహిరంగసభ 9 వ తేదీన జరిగింది. శ్రీ ఉద్దరాజు రామం (ఎం పి) శ్రీ సనకా బుచ్చిరాటయ్య (మాజీ ఎం పి.) గార్లు మాట్లాడారు

సభానంతరము శ్రీ కోసూరి పున్నయ్యభాగవతార్ గారిచే హరికథ చెప్పబడింది

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా మేడపాడు గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభ శ్రీ చీడే జగ్గారావుగారి అధ్యక్షతన జరిగింది సభలో పార్లమెంటు సభ్యులు శ్రీ ఉద్దరాజు రామం, శ్రీ పైతరం రామారావు, నర్సాపురం బ్లాకు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రుద్రరాజు సత్యనారాయణ రాజుగార్లు మాట్లాడారు

సభానంతరం భీమవరం బాలికలచే 'అమరజీవి' బుర్రకథ చెప్పబడింది

గ్రంథాలయం

విజయనగరం, జనవరి 10

విజయనగరంలోగల లోకల్ లైబ్రరీ ఆధారిటీవారి బ్రాంచి లైబ్రరీలో బాలబాలికలకు ప్రత్యేక గ్రంథాలయ విభాగం ప్రారంభించబడింది ఉన్నత పాఠశాల ప్రధానాంధ్రోధ్యాపకులు శ్రీ కె గోవిందపిళ్ళగారు సభకు అధ్యక్షత వహించారు ఉపన్యాసానంతరం బాలబాలిక లందరకూ తినుబండారాలు పంచిపెట్టారు శ్రీ రామయ్య వందనసమర్పణ చేశారు

నీరు, గాలివలే భూమి ప్రజలందరి సొత్తు

ఇది అమలు జరగడమే కమ్యూనిస్టుపార్టీ ధ్యేయమని ఉద్ఘాటన

రామచంద్రపురం, జనవరి 12

"భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశములనే పంచభూతములు ప్రజలందరి సొత్తు భూమి విషయంలో ఇది అమలు జరగడంలేదు ఇది అమలు జరగడమే కమ్యూనిస్టు పార్టీ ధ్యేయం" అని కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ దూర్వాసుల వెంకటసుబ్బారావుగా రిక్కడొక బహిరంగసభలో వివరించారు

కమ్యూనిస్టు పార్టీ నిధిసేకరణ పనులు జరుగుతున్న సందర్భంగా రామచంద్రపురం తాలూకా శివలగ్రామంలో ఈ సభ జరిగింది సభకు శ్రీ ఇళ్ళ చంద్రన్నగారు అధ్యక్షత వహించారు

బ్లాకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఇళ్ళ చంద్రన్న, శ్రీ అల్లక తాతాచార్యులుగార్ల నాయకత్వాన స్థానిక పార్టీ సభ్యుల సహకారంతో, కిట్టి వేతల సందర్భంలో పార్టీ నిధి వసూలు చేయబడింది పేద, మధ్యతరగతి రైతులు, కౌలుదార్లు 36 వరికట్టలు యిచ్చారు ఎరపోతవరం, గుడిగళ్ళ రైతాంగంకూడా 15 వరికట్టలు యిచ్చారు ఆ తరువాత ఒక్క శివలగ్రామంలోనే కిష్టనూర్పులు అయిన తరువాత వ్యవసాయ కార్మికులు 51 కుంచాల ధాన్యం ఇచ్చారు స్థానిక చేనేత కార్మికులు, ఇతరులు నగదుగా రు 69-50 న వైలు ఇచ్చారు ఇంకా వాగ్దానం చేసినది రు 80/- లు నగదు, 29 కుంచాల ధాన్యం వసూలుకావలసియున్నది

తరువాత, జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదపోటి వెంకట్రావుగారు మాట్లాడుతూ, భూసంస్కరణల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి, ప్రజల కర్తవ్యాన్నిగూర్చి వివరించారు పంచాయతీ రాజ్యం గురించి చేస్తున్న ఆర్భాటాలను ఖండించారు.

మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ చెలికాని రామారావుగారు శోషలిస్టు ఉద్యమ చరిత్రపై ప్రసంగించారు శాసనసభ్యులు శ్రీ దూర్వాసుల సుబ్బారావుగారు ఉపన్యసిస్తూ తిక్కిన నాల్గు భూతములతోపాటు భూమిని కూడా సర్వమానవోపయోగంలోనికి తీసుకొనిరావడమే కమ్యూనిస్టుల ధ్యేయమన్నారు అది జరగనంతవరకే అసాధారణ్యం ఒక ప్రక్కన, అపార దారిద్ర్యం ఒక ప్రక్కన పేరుకొని పోతూయున్నారు మనిషిని, మనిషి దోచుకొనే పద్ధతికి కమ్యూనిస్టులు వ్యతిరేకమన్నారు

తరువాత బ్లాకు కమ్యూనిస్టు కమిటీ నాయకులు శ్రీ అల్లక తాతాచార్యులుగారు విరాళాలిచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం జూనియర్ నాజర్ దళం (పసులపూడి) వారిచే "వీరబొబ్బిలి" బుర్రకథ చెప్పబడింది (వి వి)

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాదేశాల్లో సోషలిస్టు సంస్థలను ఏర్పరచి, బలపరచడానికి నిధిని స

ఉక్కు కొరతవలన తీవ్రసంక్షోభం

మూడవ ప్రణాళిక అంతానికి ఏర్పడ గలదని శ్రీ నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 18

మూడవ ప్రణాళిక అంతానికి కూడా దేశంలో ఉక్కు కొరత వున్నట్లయితే తీవ్రమైన సంక్షోభం ఏర్పడగలదని ప్రధాని నెహ్రూ నేడు జాతీయాభివృద్ధి సమావేశంలో అన్నారు

అటువంటి సంక్షోభం అభివృద్ధిని ఆటంకపరుస్తుందని, భారతదేశ పారిశ్రామిక పురోగతి, వ్యవసాయరంగం అభివృద్ధికూడా ఉక్కు, విద్యుచ్ఛక్తి సరఫరాపై ఆధారపడి ఉన్నదని ఆయన అన్నారు

ప్రస్తుతం ఉన్న ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తిశక్తిని రెండింతలు పెంచాలని, మూడవ ప్రణాళికలో బోకారో వద్ద కొలుగవ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం మాని వేసే సమస్య లేదని ఆయన అన్నారు

రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రణాళిక, ఆర్థిక మంత్రులు హాజరైన జాతీయాభివృద్ధి సమితి సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ ఆయన ఇంకా యిలా అన్నారు, "ప్రణాళికల అమలులో మనం విషమదశను చేరుకొన్నాం మూడవ ప్రణాళికను మనం రూపొందించే తీరుపైన, అమలుజరిపే తీరుపైన మన భవితవ్యం ఆధారపడి వుంది

రాబోయే ప్రణాళిక ప్రారంభానికి భారతదేశం మూడు విషయాలలో స్వయంసమృద్ధిని సాధించవచ్చు వివిధ ప్రాంతాలలో అభివృద్ధిని సాధించవలసి ఉన్నప్పటికీ దేశ అభివృద్ధికి ఈ ఆశయం ఆటంకంగా పరిణమించకూడదు

డబ్బును పొదుపుచేయవలసిన అవసరం ఉంది కాబట్టి రూపాలకోసం డబ్బును దుర్వినియోగంచేసే వాతావరణానికి నేను వ్యతిరేకిని ఈతీరుగ అనవసరమైన వస్తువుల గిరాకీని పెంచుతుంది

కొత్తగా ఉత్పత్తిచేసే విద్యుచ్ఛక్తిలో కొంతభాగాన్ని గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేకించాలి

యోగ్యత కోరిన ప్రతివిద్యార్థికి విద్య లభించేటట్టుచేయడమే లక్ష్యంగా ఉండాలి దేశం ఉపలక్షిస్తున్న సమానత్వ ఆశయసిద్ధికి విద్యప్రాణ ప్రదమైనది బడిపిల్లలకు మధ్యాహ్న భోజన సదుపాయం కలిగించిన మద్రాసును ఇతర రాష్ట్రాలు అనుసరించడం అవసరం

అపజయాలు కలిగినప్పటికీ కతపదేళ్ళలోను గణనీయమైన అభివృద్ధి జరిగింది భవిష్యత్తులో శీఘ్రపురోభివృద్ధికి అవసరమైన పునాదులను ప్రథమ ద్వితీయ ప్రణాళికలు నేకాయి ప్రణాళికా రచన అన్నది ఏదో కొంతకాలానికి పరిమితమైనదికాదు. నిరంతరంగా అది సాగవలసి వుంటుంది

విపరీతమూ, ఖచ్చితమూ అయిన ప్రణాళికల అమలు జరుగుతున్నప్పటికీ, దైనాలో క్షామం ఏర్పడడం, ఒకే అంశాన్ని తెలియజేస్తుంది దేశాలు అటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని తెలియజేస్తున్నది" అని శ్రీ నెహ్రూ అన్నారు

ప్రభుత్వరంగ ప్రాధాన్యం

ప్రభుత్వ ప్రైవేటురంగాల సహస్యపై మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో పెద్ద పథకాలకు అమలు జరపడం ద్వారానే భారతదేశం త్వరిత గతిని అభివృద్ధి చెందగలదని, ఈసహస్య పూర్వాపరాలను యోచించిన ప్రముఖులు గుర్తించారని శ్రీ నెహ్రూ అన్నారు ఆయన ఇంకా యిలా అన్నారు

"ప్రభుత్వప్రైవేటురంగాల సహస్య సైద్ధాంతికమైంది దేశానికి ఏది లాభదాయకమైనదనే ప్రశ్న ముఖ్యమైనది వ్యక్తులు ఆస్తులు పెంచుకోవడం మనకు సమ్మతంకాదు దానివల్ల అసమానతలు పెరుగుతాయి భారతదేశం పరిస్థితుల్లో ప్రైవేటు, ప్రభుత్వరంగాలు రెండింటికి స్థానం వుంది కాని ప్రణాళికాబద్ధమైన ఆర్థికవిధానంలో ప్రభుత్వరంగం యిముడుతుంది ప్రైవేటురంగం కూడా ఆ విధంగా ఇముడవలసి ఉంది గుత్తపెట్టుబడులను స్పష్టించే పద్ధతిలో ప్రవేటు రంగం నడవకూడదు

విదేశీపెట్టుబడులు

ప్రణాళికా లక్ష్యాలకు అనుగుణమైన విదేశీ పెట్టుబడులను భారతదేశం ఆహ్వానిస్తుంది పెద్దఎత్తునకనుక విదేశీ పెట్టుబడులు రావడం తటస్థిస్తే అవి భారతదేశంనుంచి లాభాలను తరలించుకు పోతాయనే వాస్తవాన్ని మరచిపోకూడదు

ఉన్నత లక్ష్యాలు అవసరం

ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవలెనని అంటూ శ్రీ నెహ్రూ ఇలాఅన్నారు, "అవాస్తవికంగా ఉండక్కరలేకుండానే, వనరులను అనుసరించి తింటిన మేరకు లక్ష్యాలను విస్తరించాలి వనరులు కూడా మనంజరిపేకృషిపైనే ఆధారపడి ఉంటాయి

పెద్దలక్ష్యాన్ని ఏర్పరచుకొన్నప్పుడే దానికి తగినట్లుగా ; ఎక్కువ కృషి జరపగలం

ప్రణాళిక ఆలోచనా విధానంలో లక్ష్యసాధన ప్రాముఖ్యం వహిస్తుంది కానీ లక్ష్యాలను, వనరులను కూడా దృష్టిలో పెట్టుకోవాలి

భారీపరిశ్రమల ఆవశ్యకత

వ్యవసాయానికి ఎరువుల ఉత్పత్తికి చాలా ప్రాముఖ్యాన్ని ఇచ్చినప్పటికీ, అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలంటే పారిశ్రామిక రంగంలో లక్ష్యాల నిర్ణయం పట్ల శ్రద్ధవహించడం ఆవశ్యకం. ఉక్కు, ఇనుము, విద్యుచ్ఛక్తి, చమురు, యంత్ర నిర్మాణం వంటి మూల పరిశ్రమలు ప్రణాళికలో ప్రాధాన్యం వహించాలి ఈ పరిశ్రమలలో ఎంత ఉత్పత్తి జరిగినప్పటికి కొరత ఉండనే ఉంటుంది

మూడవ ప్రణాళిక అంతంలోగాని నాలుగవ ప్రణాళిక ప్రారంభంలోగాని ఉక్కుకొరతఏర్పడితే మనం ఊహించడానికికూడా వీలులేని అత్యంత తీవ్రమైన సంక్షోభం రావచ్చు ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తి ప్రమాణాన్ని ఇప్పటినుండిపెంచడం ప్రారంభించాలి ఒక ఉక్కుఫ్యాక్టరీని కట్టాలంటే కొంతకాలం పడుతుంది ఒక్కరోజు ఆలస్యమైనాకూడా అది నష్టంగా పరిణమిస్తుంది

బొకారోలో ప్రభుత్వ రంగంలో నాలుగవ ఉక్కు కర్మాగార నిర్మాణం జరగదని పార్కిన వార్త నిరాధారం 10 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తితో ఈ కర్మాగారం ప్రారంభమవుతుంది 30 లక్షల టన్నుల నుంచి కోటి టన్నులవరకు ఉత్పత్తి శక్తిని పెంచడానికి వీలుగా ఈ కర్మాగారాన్ని నిర్మిస్తాము"

అస్సాం, గుజరాత్‌లలో చమురు గనులు బైటపడడాన్ని ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు

"చమురు బైటపడిన ప్రదేశాల్లో ఉత్పత్తి సాగించడమే మన ఉద్దేశం చమురు కనుగొనగలమనే ఆశ ఉన్నచోట్ల పరిశోధన సాగిస్తాము ప్రభుత్వ ఆధిపత్యంక్రింద చమురు పరిశ్రమలో గణనీయమైనభాగం ఉంటుంది

ఇతరచోట్ల నూనె పరిశోధన జరపడానికి కొన్ని విదేశీసంస్థలతో ఒప్పందాలు చేసుకోనబోతున్నాం స్థూలమైన మన ఆలోచనా విధానం ప్రాతిపదికపైన ఈ ఒప్పందం మరతులు ఉంటాయి

మూడవ ప్రణాళికలో తగిన ప్రమాణంలో నూనె లభించగల అవకాశాల దృష్ట్యా నాలుగవప్రణాళికప్రారంభంలో నూనె విషయంలో స్వయంసమృద్ధి ప్రారంభం కావచ్చు ఈ సమృద్ధి తగినంతగా ఉండకపోవచ్చు ఎందుచేత నంటే మన అవసరాలు కూడా త్వరిత గతిని పెరుగుతున్నవి

ఉక్కు, యంత్ర నిర్మాణంవంటి పరిశ్రమలను ముందుగా ప్రారంభిస్తే నాలుగవ ప్రణాళికా కాలంలో వాటి వలన లాభం చేకూరుతుంది అలా చెయకపోతే మూడవ ప్రణాళిక ముగిసేనాటికి చిక్కులకు, నష్టానికి గురి అవుతాం

భారత రాయబారితో కృశ్చేవ్ భేటీ

మాస్కో, జనవరి 18

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఈ వేళ మాస్కోలోని భారత రాయబారి శ్రీ కె పి యస్ మీనన్‌ని పిలిపించి, లావోస్ ఘటనలను గురించి సంభాషించారు

సోవియట్ అధికారవార్తా సంస్థ 'టాస్ ఈ విషయాన్ని ప్రకటించింది

బ్రిటన్ ప్రయత్నాలు

లావోస్ సమస్యను గురించి బ్రిటిష్ ప్రభుత్వం అనేక దేశాల ప్రభుత్వాలతో సమాలోచనలు సాగిస్తున్నదని బ్రిటిష్ అధికారవర్గాల వారు వెల్లడిచేసినట్లు లండన్ వార్త

భారత, సోవియట్, అమెరికా, కెనడా, కాంబోడియా, దేశాల ప్రభుత్వాలతోనూ, లావోస్‌లోని విరోధ ప్రభుత్వంతోనూ బ్రిటన్ సంప్రతింపులు సాగిస్తున్నదన్నారు ఫ్రెంచి ప్రభుత్వంతోకూడా సమాలోచనలు జరుపుతున్నదని తెలిపారు

యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘాన్ని తిరిగి వెంటనే పనిచేయించడం ఒక్కటే తక్షణకర్తవ్యం అనేదే ఇప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వ అభిప్రాయమనిఅధికారులు తెలిపినట్లు లండను వార్త అయితే లావోస్ సమస్యపై 14 దేశాల సమావేశం జరగాలని కాంబోడియా ప్రభుత్వం చేసిన సూచనను గురించి ఆలోచించేందుకు కూడా బ్రిటన్ సిద్ధంగాఉన్నదన్నారు అయితే ఈ సూచనకు ప్రధమస్థానం ఇవ్వడానికి బ్రిటన్ వెనుకాడుతున్నదన్నారు

'హెచ్చు కూలీరేట్లు సాధించుకొనండి'

కోయంబుత్తూరు, జనవరి 10

వ్యవసాయ కార్మికులు పెరిగిన ధరల దృష్ట్యా హెచ్చు కూలీరేట్లను సాధించుకొనేందుకు సిద్ధంకావాలనీ, కనీస వేతనాల చట్టాన్ని తీసుకురావలసిందిగా ఆందోళన చేయాలనీ వ్యవసాయ కార్మికుల్ని ప్రబోధిస్తూ నెల్లూరుజిల్లా కోయంబుత్తూరు, బుచ్చిరెడ్డిపాలెం బ్లాకు వ్యవసాయ కార్మికసంఘం కమిటీ ఒక కరపత్రాన్ని ప్రచురించింది

జాతీయ సమైక్యతా సంఘం

కాంగ్రెసు అధ్యక్షునిచే నియామకం

న్యూఢిల్లీ, జనవరి 18

భావనగర్ కాంగ్రెస్ సమావేశం చేసిన నిర్ణయానుసారం అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన ఒక జాతీయ సమైక్యతా సంఘాన్ని నియమించారు

శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్, శ్రీ ఫజ్లుల్ రాహ్మాన్, సర్దార్ స్వర్ణ సింగ్, శ్రీ ఎ కె హఫీజ్కా, మౌలానా హఫీజుర్ రహ్మాన్, శ్రీ పి యస్ జార్జి, శ్రీ అక్బర్ అలీఖాన్, శ్రీ పి సి. సేన్, శ్రీ వి వి గ్రామిడ్, శ్రీ బిజోదానంద్ ఝా, శ్రీ సాదిక్ అలీ ఈసంఘంలోని ఇతర సభ్యులు.

దేశంలో 50 కోట్ల కొబ్బరికాయలలోటు

ఎర్నాకులం, జనవరి 12

ద్వితీయ ప్రణాళికా కాలంతానికి దేశంలో సంవత్సరానికి 50 కోట్ల కొబ్బరికాయల లోటు ఏర్పడుతుందని కేంద్ర కొబ్బరికాయల కమిటీ నేడొక ప్రకటనలో పేర్కొన్నది మరొకవిధంగా చెప్పాలంటే 80 వేల టన్నుల కొబ్బరిపాలు కొరత ఏర్పడుతుంది

ఈ కమిటీ ప్రకటనలో ఇంకా క్రింది వివరాలున్నవి

వివిధ రాష్ట్రాలలో కొబ్బరితోటల పెంపకానికి అమలుజరుగుతున్న కృషి ఫలితంగా ద్వితీయ ప్రణాళిక ఆఖరుకు దేశంలో ఏటా అదనంగా 35 కోట్లు టెంకాయలు ఉత్పత్తి అవుతున్నవి ద్వితీయ ప్రణాళిక ఆఖరుకు 87 కోట్లు టెంకాయలు అదనంగా ఉత్పత్తిచేయాలని ప్రణాళికలో నిర్దేశించారు-కాబట్టి మొత్తంపై ఏటా 50 కోట్ల టెంకాయలు తక్కువవుతాయి.

తృతీయ ప్రణాళికా కాలంలో 108 కోట్ల 7 లక్షల కొబ్బరికాయలు అదనంగా వుత్పత్తి చేయాలని కేంద్ర కొబ్బరికాయల కమిటీ నిర్ణయించింది

ప్రస్తుతం దేశంలో ఏటా 415 కోట్ల కొబ్బరికాయలు ఉత్పత్తి అవుతున్నవి ఇవి మన దేశావసరాలకు చాలడంలేదు మన కవసరమయిన కొబ్బరికాయల్లో నాల్గింట ఒకభాగం విదేశాలనుండి దిగుమతి చేసుకొంటున్నాము

కాశ్మీర్ స్వయంనిర్ణయ సూత్రంపై రాజీఅంటూ లేదని పాకిస్తాన్ కాశ్మీర్ వ్యవహారాలమంత్రి చెప్పారు

దయాళ్ వెళ్ళిపోవాలని ఐరాస కార్యదర్శికి కసవూబూ లేఖ

ప్రధాని లుముంబాకు తిరిగి జైలు ప్రాప్తి

లియోపాల్డ్‌విల్లే, జనవరి 15

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక ప్రతినిధిగా కాంగోలో వ్యవహరిస్తున్న శ్రీ రాజేశ్వరదయాళ్‌ను కాంగోనుండి వెనువెంటనే పంపించివేయాలని విద్రోహ కర్నల్ మొబుటూ నడుపుతున్న ప్రభుత్వం నేడు డిమాండుచేసింది

ఈ విషయాన్ని మొబుటూ నియమించిన కమిషనర్ల సంఘాధ్యక్షుడు జస్టిస్ బొంబోకో నేడు ప్రకటించారు

ప్రధాని లుముంబాను జైలులో పెట్టిన తర్వాత కాంగోలో అధికారాన్ని చేజిక్కించుకున్న మొబుటూ యీ కమిషనర్ల ద్వారా పరిపాలన సాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే

ఈ డిమాండును ఐరాస కార్యదర్శికి అధ్యక్షుడు కసవూబూ వ్రాసిన లేఖలో తెలియపరచారని ఇక్కడ జరిగిన ఒక పత్రికాగోష్ఠిలో బొంబోకో తెలిపారు

అయితే శ్రీ దయాళ్‌ను వెనక్కు పిలిపించివేయడానికి కాలపరిమితి ఏదీ నిర్ణయించలేదనీ, తాము ఐరాసతో సహకరిస్తూనే వుంటామనికూడా బొంబోకో చెప్పారు

"కాంగోలో శాంతిభద్రతలను నెలకొల్పడంలో విఫలమగుటకు శ్రీ దయాళ్ కనీసం కొంతవరకైనా బాధ్యులని" కసవూబూ తన లేఖలో ఐరాస కార్యదర్శికి తెలియపరచారని బొంబోకో అన్నారు

ఐరాస ఏమీ పట్టించుకోనని వైఖరి తీసుకున్నందువల్ల "కాంగో ప్రథమ ప్రధానమంత్రియైన లుముంబా కాంగో ప్రజలను హింసించి, ఖూనీలు జరపడంలో తోడ్పడినట్లే అయిందని" అన్నారు

ఆదిలో కాంగోలోవున్న బెల్జియన్లను పంపివేయడానికి, శాంతి భద్రతలను నిలబెట్టడానికి లియోపాల్డ్‌విల్లేలోని అధికారులు ఐరాసతో సహకరించడానికి అంగీకరించారనిచెప్పారు

"కాని ఐరాస మాకు ఆ విధంగా శాంతి భద్రతలను కాపాడడానికి ఏమీ సహాయపడలేదు" అని అన్నారు

కాంగోలో విధ్వంసం జరపాలనే ప్రచారం జరుగుతున్నదనీ, దానివల్ల అంతర్యుద్ధం సంభవించవచ్చుననీ బొంబోకో చెప్పారు. ఇలాంటి పరిస్థితులలో తమ ప్రభుత్వం చేతులు ముడుచుకు కూర్చొన జాలదన్నారు

(నూయార్కులో ఐరాస కార్యాలయంలో శ్రీ దయాళ్‌ను పిలిపించివేయాల్సిన విషయమైదర్యాప్తుచేయగా అధికారరీత్యా తమకేమీ సమాచారం అందలేదని చెప్పారు వార్తా సంస్థలు తెలిపిన సమాచారం మీద వ్యాఖ్యానించడానికి నిరాకరించారు)

లుముంబా అనుకూలుర సమీకరణ

రాజధాని లియోపాల్డ్‌విల్లేలో లుముంబాకు అనుకూలమైన బలగాలు సమీకృతమవుతున్నట్లు నేడు స్పష్టంగా కనబడుతున్నది ఇదంతా ప్రధాని లుముంబాను విడిపించడానికి తిరిగి సరికొత్త ప్రయత్నం చేయడానికే జరుగుతున్నట్లు కనిపిస్తున్నది

ఇక్కడ నుండి అనేక కార్లలో లుముంబా అనుచరులు లుముంబాను బంధించివుంచిన థిస్విల్లేకి బయలుదేరారు

థిస్విల్లేనుండి లుముంబా లియోపాల్డ్‌విల్లేకి రావడానికి అవసరమైన రవాణా సౌకర్యంకలుగచేయనందుకు థిస్విల్లేలో ఐరాసకు చెందిన మొరాకో సైనికులను కాంగోలో ప్రస్తుతం పనిచేస్తున్న ఐరాస మధ్యవర్తి సంఘంలోని ఒక ఆఫ్రికన్ సభ్యుడు నిందించారు థిస్విల్లే సైనిక శిబిరంలో కొద్ది కాలంపాటు జరిగినతిరుగుబాటుఫలితంగాలుముంబా విముక్తుడై ఐరాస సహాయాన్ని కోరగా దానిని నిరాకరించారని తెలిపారు ఈ విషయాన్ని మధ్యవర్తి సంఘంలో చర్చకు తేగలనన్నారు

ఈ సంఘంలోవున్న మొరాకో సభ్యుడు ఈ విషయాన్ని అంగీకరించలేదు కాగా, ఒక ఐరాస ప్రతినిధి అడుగగా తానేమీ వ్యాఖ్యానించనని చెప్పారు

ప్రధాని లుముంబాను కొద్దిగంటల పాటు విడుదలచేసిన సైనికులను కొనివేయడానికి మొబుటూ చాలా ధనం వెచ్చించాడని యీ ఆఫ్రికన్ ప్రముఖుడు చెప్పారు

అక్కడ సైనికులు తిరుగుబాటు చేసి కొన్నిగంటల పాటు లుముంబాను స్వతంత్రునిగా చేశారన్న ఒక ఫ్రెంచి వార్తా సంస్థ వార్తను కర్నల్ మొబుటూ అధికారం క్రిందనున్న వార్తాసంస్థ కూడ ప్రకటించింది

జైలులోవున్న లుముంబాతో అధ్యక్షుడు కసవూబూ,కర్నల్ మొబుటూలు సంభాషించారని తెలుస్తున్నది

లుముంబాకు తిరిగి బందిఖానా

థిస్విల్లేలో సైనికుల తిరుగుబాటును గురించి విన్న మొబుటూ,కసవూబూలు హుటాహుటిని థిస్విల్లేకిపోయి జైలులో వున్న ప్రధాని లుముంబాతో చర్చలు జరిపారు

థిస్విల్లేలోని సైనిక శిబిరంలో లుముంబా బందీగా వుంటున్నాడు

తమకు జీతాలు సరిగా ఇవ్వనందున కొందరు సైనికులు తమ ఆఫీసర్లను బందీలుగా పట్టుకొన్నారు ఈ తిరుగుబాటుకు అతీత్వరలోనే రాజకీయ స్వభావం వచ్చింది కొందరు సైనికులు పోయి లుముంబాను విడిపించారు

ఈ సమయంలోనే థిస్విల్లేకి చేరుకున్నకసవూబూ, మొబుటూలు తిరుగుబాటుదార్లతో చర్చలు జరిపి, వారిని "శాంతి" పరచారు దానిమీదట ఆ సైనికులు లుముంబాను తిరిగి జైలుకు తీసుకుపోయి బంధించారు

ఆతర్వాతకసవూబూ, మొబుటూలు లుముంబాతో రాజీయ చర్చలు జరిపారు కాంగోలో అంతర్గత సంక్షోభాన్ని పరిష్కరించడానికి జరుపదలచిన రౌండ్‌టేబిల్ సభలో పాల్గొనడానికి లుముంబా ఏయే మరతులు పెడుతున్నారో తెలుసుకొనగోరారు ఈ చర్చల ఫలితాలనుమాత్రం వారు వెల్లడి చేయలేదు

కేరళలో ఉప ఎన్నిక

తిరుచూర్, జనవరి 18

కేరళ శాసనసభకు పార్లమెంటరీ నియోజకవర్గంనుండి జరిగే ఉపఎన్నికకు అడ్వకేటు శ్రీ యమ్ వి వాసుని తన అభ్యర్థిగా నిలబెట్టడానికి కేరళ కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించింది

వెనుకటి కమ్యూనిస్టు మంత్రివర్గంలో ఆరోగ్యశాఖా మంత్రిగా వుండిన డాక్టర్ ఏ ఆర్ మీనన్ చనిపోవడం కారణంగా ఉపఎన్నిక అవసరమయింది

ప్రసో. పార్టీ శ్రీ ఏ యస్ దివాకరన్‌ని అభ్యర్థిగానిలబెడుతూంది ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన పోలింగు ప్రారంభం

గంగా-యమునా సంగమస్థానంలో సంక్రాంతినాడు దాదాపు మూడు లక్షలమంది స్నానాలు చేశారు

ఐక్ తనకుతాను ఇచ్చుకున్న యోగ్యతాపత్రం

వాషింగ్టన్, జనవరి 12

అమెరికాదేశపు సైనిక, భౌతికశక్తి తన ఎనిమిదేళ్ళ పరిపాలనలోనూ మరింత పెంపొందించిందని అధ్యక్షులు ఐసెన్‌హోవర్, అమెరికా కాంగ్రెస సభలో తన కడపటి ప్రసంగంలోనిస్తూ అన్నారు

ఈనెల ఇరువదవ తేదీని ఐసెన్‌హోవర్ అమెరికా అధ్యక్షపీఠంనుండి దిగిపోతారు జాన్ కెన్నడీ కొత్త అధ్యక్షుడుగా పదవీస్వీకారంచేస్తారు

"ప్రపంచంలో జాతీయ స్వాతంత్ర్యాభిలాషను పెంపొందించేందుకు అమెరికా ప్రభుత్వం కృషిచేస్తూంటే, మరొక బలమయిన శక్తి ఆ వాంఛను ప్రమాదకరమయిన తప్పుదోవలుపట్టించడానికి ప్రయత్నిస్తున్నద"ని ఐక్ తన ప్రసంగంలో ఆరోపించారు

స్వాతంత్ర్యంకోసం సహజంగా తహతహలాడుతూన్నవారి పోరాటాలను ప్రపంచమంతటా తన స్వప్రయోజనాలకు ఉపయోగించుకునేందుకు కమ్యూనిస్టు ఉద్యమం ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు

ఈకారణంచేతనే ప్రపంచమంతటా తీవ్రమయిన కల్లోలాలు ఏర్పడుతున్నాయన్నారు

ఈనెల ఇరువదవతేదీన తాను పదవీవిరమణ చేస్తున్నానని, కొత్త అధ్యక్షుడు అధికారంలోకివచ్చి, దేశం భవిష్యత్తు విషయమై ఆయన ప్రతిపాదనలను శాసనసభముందుంచుతారని ఐక్ తన ప్రసంగం ప్రారంభంలో తెలిపారు తమ తమ రాజకీయాభిప్రాయాలు ఎటువంటి వయినప్పటికీ కొత్త అధ్యక్షునికి దేశంలోని ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలను అందజేస్తారన్నారు

కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గుకు

స్టాకువారి కొంగమాదుకు మందు ప్రాణదాన మిచ్చును పిల్లలకు సంతవిందు కోరింత దగ్గుకు విరపాయమయిన మందు కి అమావాశ్యలు పోఫలయునని యే మారవద్దు కి రోజులలో తప్పక గుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందులషాపులలో దొరకును

జి ఎస్ స్టియర్స్ & కో, మద్రాసు - 1

లువాలబాలో ఉద్రిక్త పరిస్థితి : షోంబేకి ఐరాస హెచ్చరికలు

ఎలిజబెత్‌విల్లే, జనవరి 18

లువాలబా (ఉత్తర కాటంగా) రాష్ట్రంలో ఉద్రిక్తత అంతకంతకు తీవ్రమవుతున్నదని ఎలిజబెత్‌విల్లేలోని ఐరాస అధికారి ఒకరు తెలిపారు

అక్కడి బలూబా తెగవారు బుకామా అనేచోట ఒక కంటెనను ప్రేలగొట్టి, ఐరాస రైలు నొకదానిని ఆపివేశారు బొగ్గును రవాణా చేస్తున్న ఆ రైలుకు ఐరాస సైన్యంలోని మొరాకో సైనికులను కాపలాపెట్టారు

లూవాలబా రాష్ట్రముఖ్య పట్టణమయిన మానోనో నగరంలోకి ఇటీవల ప్రవేశించిన లుముంబా అనుకూల సైనికులను, అక్కడనుండి వెళ్ళిపోవలసిందిగా నచ్చజెప్పడానికి ఐరాస అదనపు సైనికదళాలను పంపిన విషయం పాఠకులకు తెలిసినదే

ఇప్పుడు ఈ ఐరాస రైలును బలూబా తెగవారు ఆపివేయడం రెండు రోజులవాడు ఐరాస అధికారులుఏర్పరచిన 'తటస్థమండలం'లో జరిగిందని అంటున్నారు

ప్రస్తుతం మానోనోలో ఉన్న లుముంబా అనుకూల సైన్యంతో ఘర్షణ పెట్టుకుంటే కాంగో దేశమంతటా అది యుద్ధాన్ని రెచ్చగొట్టే చర్య కాగలదని ఐరాస అధికారులు మోసె షోంబేని ఈవేళ మరొకసారి హెచ్చరించారు

"నిగ్రహం వహించవలసిన అవసరం ఈనాడు మునుపటికన్నా చాల ఎక్కువగా ఉన్నద"ని వారు ఆహెచ్చరికపత్రంలో తెలిపారు మానోనోలోని లుముంబా సైనికులపై దాడికి ఒడిగట్టి కవ్వింపు చర్యలకు పూనుకోవద్దని మోసెషోంబేకిసలహా ఇచ్చారు

ఇలాంటి హెచ్చరికలనే మానోనోలోని లుముంబా అనుకూల సైనికులకు కూడా ఐరాస అధికారులు అందజేశారు

కాటంగా రాష్ట్రంలో ల్యూనా అనేచోటకూడా చాల ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందనీ,అక్కడ షోంబె సైనికులూ బలూబాతెగ సైనికులూ ముఖాముఖి మోహరించి ఉన్నారని ఐరాస అధికారులు తెలిపారు అయితే అక్కడ ఇంతవరకు యుద్ధచర్యలు ప్రారంభంకాలేదన్నారు

ఎలిజబెత్‌విల్లేకి 60 మైళ్ళదూరంలో ఉన్న జాడోట్‌విల్లేలో ఐరాస సైనికులకూ, మోసె షోంబే సైనికులకూ మధ్య సంఘర్షణ జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి

మోసె షోంబే తరఫున బెల్జియం విమానాలు తమ బలూబా మిత్రులపై దాడిచేయడంతో మానోనోలో ఉన్న ఆరువందలమంది లుముంబా సైనికులు బాగా ఆవేశపూరితులయినట్లు కూడా తెలుస్తున్నదని ఐరాస అధికారులు అంటున్నారు

ఈ పరిస్థితిలో ఐరాస విమానాలు వెళ్ళినా, అక్కడివారు వాటిని షోంబే విమానాలను కొని దెబ్బ తీయవచ్చునని కూడా పీరనుకుంటున్నారు ఉత్తర కాటంగాపై ఈవేళ విమానదాడులు జరిగినట్లు వార్తలేమీ వెలువడలేదు

త్యాగరాజోత్సవాలు

ఏలూరు, జనవరి 10

ఏలూరు శేషగిరిపురం బజారులో ఈనెల 6, 7, 8 తేదీల్లో శ్రీ ప్రచండ శాస్త్రుల మిత్రమండలి ఆధ్వర్యాన త్యాగరాజోత్సవాలు జరిగినవి

6వ తేదీన యువజన కళాక్షేత్రం వారు "పోలీసు" నాటిక, 7వ తేదీన జయలక్ష్మి ఆర్ట్ థియేటరు వారు "లంకెల బిందెలు" నాటకాలు ప్రదర్శించారు టి సత్యంగారి ఏకపాత్రాభినయం వై మార్కండేయులుగారి వివిధాభినయ ప్రదర్శనలు జరిగినవి

8వ తేదీన ఫ్రెండ్స్ ఆర్ట్ అసోసియేషన్ వారిచే "సేరస్తుడెరుసు" నాటిక, అప్పారావుగారి ఏకపాత్రాభినయం జరిగింది

'తొలగించిన పాకలవారికి వసతి చూపండి'

నర్సాపురం, జనవరి 12

ఇటీవల పశ్చిమ గోదావరి ఒడ్డున హైవేస్‌రోడ్డు మార్జిన్‌లో నివసిస్తున్న పేదల ఇండ్లు సుమారు 90 వరకు పీకివేసినందున వారు నిరాధారులయ్యారు

• నర్సాపురం మునిసిపాలిటీగామారిన తర్వాత పట్టణం అభివృద్ధిచెందుతున్నందున యిటువంటి పీకివేతలవల్ల నిరాధారు లయ్యేవారికి వసతి చూపడం అవసరమని మున్సిపాలిటినీ, ప్రభుత్వాన్నీ కోరుతూ పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన బహిరంగసభలో తీర్మానించారు

సభకు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ బి పి గోపాలరాజుగారు అధ్యక్షత వహించారు పార్లమెంటు సభ్యులు శ్రీ ఉద్దరాజు రామం రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సభ్యులు, శ్రీ సనకా బుచ్చిబోటయ్యగార్లు నేటి జాతీయ, అంతర్జాతీయ విషయాలపై విపులంగా ప్రసంగించారు నేటి ప్రపంచ సమస్యల పరిష్కారానికి యిటీవల వెలువడిన 81 దేశాల కమ్యూనిస్టుపార్టీల ప్రకటనను దిక్సూచి అని అభివర్ణించారు

నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎక్స్‌రే ప్లాంట్‌ను పని చేయించుటకు రేడియాలజిస్టును వేయాలనీ, మందుల సప్లయి పెంచాలనీ, పక్కా బిల్డింగులతో ఆధునిక పరికరాలతో ఆస్పత్రిని పునర్నిర్మాణం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ కరాళి తీర్మానం చేశారు

సభానంతరం కోనూరి పున్నయ్య భాగవతార్‌గారిచే అర్జునుని తీర్థయాత్ర హరికథ చెప్పబడింది (వి వి)

పింగాణీ కార్మిక నాయకుని నిరాహారదీక్ష

గూడూరు, జనవరి 12

గూడూరులోని ప్రభుత్వ పింగాణీ ఫ్యాక్టరీలో కార్మికుల వాంఛలను ప్రభుత్వాధికారులు ఎంతకూ పెరవేర్చనందున పింగాణీ కార్మిక యూనియన్ అధ్యక్షులు శ్రీ వాకాటి రమణారెడ్డిగారు జనవరి 26 సాయంత్రం నుండి నిరాహారదీక్షను ప్రారంభిస్తారని మజ్దూర్ యూనియన్ తెలియజేస్తున్నది 28వ తేదీ నుండి తాముజనరల్ సమ్మెను ప్రారంభిస్తామని కూడా అది తెలియజేసింది

సిరామిక్ ఎక్స్‌పర్టు రాజుగారి చర్యలను విచారించాలనీ, కార్మికులకు వెయిటేజీ యివ్వాలనీ, పండగ దినములలో కూలి యివ్వాలనీ, కార్మికుల్లో కాటాగిరైజేషను చేయాలనీ, బర్తరఫ్ చేసినవారిని పనిలో పెట్టుకోవాలనీ, అరుమాసాల పైబడినవారిని బాయ ఎరచాలనీ వారు తమ కోర్కెలలో తెలియజేశారు

యూనియన్‌లో చేరిన కార్మికుల తొలగింపు

చిలకలూరిపేట, జనవరి 10

యూనియన్‌లో చేరారనే కారణంతో 11 మంది కార్మికులను తొలగించిన గోల్డన్ టుబాకో కంపెనీ చిలకలూరిపేట బ్రాంచి మేనేజిమెంటు చర్యను తీవ్రంగా ఖండిస్తూ చిలకలూరిపేట ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ తీర్మానించింది కార్మికుల ప్రాథమిక హక్కును కాపాడుకొనేందుకై వారు సాగించే ఆందోళనకు పూర్తి మద్దతునివ్వాలని నిర్ణయించింది

ఈ సమావేశం చిలకలూరిపేటలో 5, 6 తేదీలలో జరిగింది

ఇటీవల మరణించిన మెదక్ జిల్లా కమ్యూనిస్టు నాయకులు కేవల్ కిషన్, లక్ష్మయ్యగార్లకు జోహార్లర్పించారు

రాగి
తీగలు, రేకులు,
బస్సుబార్స్, కడ్డ